16 పేజీలు సంపుటి 6 సంచిక 6 అనన్య ప్రచారంగల సినీ పత్రిక 1-9-77 1 రూపాయి

కాగడా

డాక్టర్లు, లాయర్లు కౌబాయ్ తారలయారట
తెనాలిపేట గడిసెల్లో బ్రతికింది ఎవరట!
నిజాలు కక్కితే ముంచుకొచ్చే ముప్పేమిటో
చెప్పిందల్లా నమ్మడానికి ప్రజలు ఫూల్సా!



తళుకు తళుకుమనే ఆ మెరుపులు కాస్ట్యూమ్స్‌వే. కాదనలేం. ఆ అలంకరణలన్నీ తీసిపారేసినా అలాగే మెరుస్తుంది మంజుల అన్నది కూడా యథార్థం. మెరుపులా నవ్వులే ఆమె నిస్థాయికి తెచ్చాయి. శ్రీ మల్లికార్జునరావు దర్శకత్వంలో శ్రీ సూర్యనారాయణబాబు నిర్మిస్తున్న పద్మావతి వారి 'మనుషులు చేసిన దొంగలు'లోని మెరుపులివి!

చాణుక్య, చంద్రగుప్త: కాగడా సమీక్ష

'అహం' చంపేస్తోంది

తెలుగు సినిమాల పరువు రానురాను చచ్చిపోతోంది. ఇందుకు కారణాలు అనేకాలు.

కథలు బాగుండడంలేదు. ఇది అందరూ ఒప్పుకుంటున్న యదార్థం. పాటలు కథకు అతకడంలేదు. కాగా బోరుకొట్టేస్తున్నాయి. పాటలో బూతు పెరిగిపోతోంది. అందువల్లనే ఫెయిలవడంలేదు చిత్రాలు. పాత్రల్లో ఆర్టిస్టులు కనిపిస్తున్నారే తప్ప పాత్రలు కనబడ్డం మానేసి చాలాకాలం అయిపోయింది. ఆర్టిస్టులు కనిపించినా కాస్త సరిపెట్టుకోగలం. కాని వాళ్ళ అహం ఎక్కువ కనిపిస్తోంది. అందువల్ల పాత్ర మరింతగా చస్తోంది. ఇది ప్రధాన కారణం పరాజయాలకు

ఇంత బడ్జెట్‌లో యీకథను తీసెయ్యాలనుకోవడం, ఆబడ్జెట్ కుదింపులో ఆ కథ యిమడకపోవడం మరో కారణం. ఏనుగును తీసుకువెళ్ళి పంజరంలో పెడదామనుకోవడంలాటిది యిది. అలాగే చిలకను తీసుకువెళ్ళి పెద్ద ఏనుగుల శాలలో బంధిద్దామనుకుంటారు కొందరు. అంటే అతి చిన్న కథను తీసుకెళ్ళి పెద్ద సెట్టులో భారీతారాగణంతో కథకు అవసరం లేనన్ని పాటలతో పదహారు రీళ్ళు సాగదియ్యడం. అరగంటలో అయిపోయే కథను లెంగ్తుకోసం లాగిలాగి మూడు గంటలపాటు చెబితే ఎలావుంటుంది?!

నేటివిటీలో ఏవగింపు

ఇంకో కారణం వుంది చిత్రాల పరాజయాలకు. పాత్రలూ సహజత్వమూ నేటివిటీ అంటూ ఎంతసేపూ గుడిసెలూ అపరిశుద్ధమైన మనుషులూ వాళ్ళఉమ్ములూ కుప్పతొట్ల ప్రక్క కుక్కలూ చూపిస్తూపోతే ఎంతసేపు భరిస్తారు ఎవరుమాత్రం? కథకు సహజత్వం అవసరమే గాని అందులో మరీ చాదస్తానికి పోతున్నారు కొందరు. ఎప్పుడూ పెంటచ్చిలా కనిపిస్తే పెళ్ళాన్నే భరించలేని ప్రజలను సహజత్వం పేరుతో సదా సైడు కాలవల్నీ అందులోని దోమల్నీ చూపిస్తే ఎలా భరిస్తారు!!

ఇక అసలు సహజత్వానికే నోచుకోని చిత్రాలు. అంతా కృత్రిమంగా నేవుంటుంది. కథ కృత్రిమం. పాత్రలు కృత్రిమం. వాటి మాటలు కృత్రిమం. అందుకు చెందిన పాటలు మరింత కృత్రిమం. వీటికి పెద్ద పెద్ద సెట్టూ లక్షలడబ్బూ దర్శకుడి చిత్రీకరణ వైభవం గొప్పగొప్ప లొకేషన్సూ జతపడతాయి. చిత్రం బట్టలకొట్లో బొమ్మలకు ఘనమైన చీరలు కట్టి వింపో పెట్టినట్టు తయారౌతుంది. జీవం వుండదు. ఏదో ఆకర్షణ వుండవచ్చు. జీవంలేని ఆకర్షణను కూడా భరించలేడు మానవుడు. అయిదు రూపాయలకు ఓ అప్పలమ్మను



పద్మాలయ నిర్మాతలకు యీసారి నవరస భరితమైన శతదినోత్సవాలు ఖాయమనిపించే కథ దొరికింది. దానికి పట్నవాసం అని పేరు పెట్టారు. ఊటీలో జరిగిన ప్రారంభోత్సవంలో కెమెరా స్విచ్‌ఆన్ చేస్తున్నారు శ్రీఫిలిమ్స్ అధినేత శ్రీరామకృష్ణారావు. కెమెరా పి. గోపీకృష్ణ. నిర్మాత హనుమంతరావు. నిర్వహణ ఆదిశేషగిరిరావు. నటీ నటులు కృష్ణ మోహన్‌బాబు విజయనిర్మల లక్ష్మి రాజుబాబు వగైరాలు. సంగీతం రాఘవులు.

ఎడిటోరియల్

తెచ్చుకుంటే సుఖముంటుందిగాని రేఖా స్టోర్సులో నిలబెట్టబడ్డ ఓబొమ్మను చీరతో సహా ఉచితంగా యిస్తే మాత్రం సుఖమేమి లభిస్తుంది గనుక?!

బట్టల కొట్టులో బొమ్మలు

ఇలాగ ఎన్నో కారణాలున్నాయి చిత్రాల పరాజయాలకు. కొంతమందికి చిత్రంమీద చిత్రం ఫెయిలవుతున్నా సరే మరో చిత్రాన్ని మొదలుపెట్టెయ్యగలఆర్థిక దక్షత వుంటుంది. తన చిత్రం ఫెయిల్యూరుకు తన విధి కారణం అనుకుంటాడే తప్ప తన కృషి ఏమిటన్నదీ తన టేస్టు ఎంతున్నదన్నదీఆలోచించుకోడు. ఎవరైనా అన్నా ఒప్పుకోడు. ఏ వ్యాపారంలోనైనా 'అదృష్టం' అనేది ఒకటి వుంటుంది. అంతవరకూ ఒప్పుకోవలసిందే. కాని దురదృష్టానికి జతపడ్డ తన అవివేకం ఎంత అన్నది ఆలోచించడు. మట్టి ముద్దతో బొమ్మలు చెయ్యడం ఒక కళ. కాని ఏదో ఒక బొమ్మను తయారు చెయ్యగలవాడల్లా కళాకారుడుకాడు చూస్తూనే వున్నాం పెద్దాపురం జంక్షన్‌లోనూ రాజమండ్రీ కోటగుమ్మంలోనూ కాకిరెట్టవర్షంలో కొట్టుమిట్టాడుతున్న పొట్టికాళ్ళ పొట్టిచేతుల బొజ్జున్న గాంధీగారి విగ్రహాల్ని. ఆయనే బ్రతికుంటే యీ విగ్రహాల్నిచూసి ఎవరూ చంపకుండా తనకు తనే ఆత్మహత్య చేసుకునేవాడు. అలా తయారౌతున్నాయి మన సోకాల్డ్ 'కళాకారుల' చేతుల్లో లక్షలాది ద్రవ్యం మంచినీళ్ళలా తగులద్ద కొన్ని చిత్రాలు!

ఆడతనంలేని తారలు

సృష్టికర్త ఆకర్షణలనన్నిటినీ పట్టుకొచ్చి ఆడదానిలో పోశాడు. కళ్ళిచ్చాడు. చక్కటి కాళ్ళిచ్చాడు. వాటికి మెత్త మెత్తని వెనుకఎత్తుల్ని జతచేశాడు. ముందులిచ్చాడు. వాటికి మెత్తమెత్తని ముచికలిచ్చాడు. చక్కటి భుజాలిచ్చాడు. వాటికి గుబగుబలు పుట్టించే చంకలిచ్చాడు. పసందైన పళ్ళిచ్చాడు, వాటికి తీపి తీపి పెదవులిచ్చాడు. ఎన్నో యిచ్చాడు సృష్టికే అలంకారంగా, తన గొప్పతనానికే టేస్టుకీ నిదర్శనంగా. రానురాను యిప్పుడొస్తున్న తెలుగు సినిమాల్లో వీటన్నిటినీకూడా ఎంత

ఒద్దు బాబోయ్ అనిపిస్తున్న తెలుగు సినిమాలు
అధోగతికి తోస్తున్న అర్థంలేని అభిరుచులు
ఎప్పుడు మారతారు మన వాళ్ళు? మారగలరా!

ఘోరంగా చంపవచ్చునో సమాధి చెయ్యవచ్చునో నేర్చుకుంటున్నాడు మన సినీ 'కళా కారుడు'!

ఆడదైతేచాలు. కాస్తవయస్సున్నదైతే చాలు ఎవత్తయినా పనికొస్తుందిప్పుడు మన తెలుగుసినిమాకి! దీనికి కొత్త టేలంటు అని పేరు! పిల్ల బాగుండకపోతే యే ఆకర్షణా కనిపించకపోతే సహజత్వం కోసం తెచ్చామన్నది ఒక బుకాయింపు. సహజత్వం కావాలిగాని పిల్లకూడా పసందుగా వుండాలనుకుంటాడు ప్రేక్షకుడు. అవి వీళ్ళకక్కర్లేదు. మందు కొట్టినప్పుడు ఏ మదవతి అయినా బాగుంటుంది. వాళ్ళందర్నీ తెచ్చి వాళ్ళకిచ్చిన ప్రోమిస్‌లను నెరవేర్చుకుందుకు ప్రేక్షకుణ్ణి భరించమంటే అతగాడు హేమమాలిని సినిమాలకుచక్కాపోతున్నాడు 'యిది' బాగుండలేదని చెప్పకుండానే! 'స్నేహం'లో 'మాధవి పెద్దన్నయ్య' లో సంగీత పెద్ద ఉదాహరణలు యిందుకు. అగ్రనటిచిత్రాలు అధ్వాన్నస్థితికి వచ్చేస్తున్నాయంటే ఆ విగ్రహంలో చూడదగ్గదేదీ పల్లెకైనా మిగలకంలేదన్నది అర్థం చేసుకోరు మననిర్మాతలు. పేరుప్రఖ్యాతులకు యిచ్చే డబ్బు పాత్రలో పలకదని గుర్తించలేరు యీ కళాస్రష్టలు!

వాసన్ సాధించిన విజయాలు

జెమినీ వాసన్ మంగమ్మ శపథంలో మంగమ్మ పాత్రకు వసుంధరను (వైజయంతిమాల తల్లి) ఎన్నికచేశాడు. కేవలం ఆమెకారణంగా ఆమెవిగ్రహం కారణంగా ఆసెక్సుకారణంగా వాటితో ఆమె రాణించిన అఖండమైన రాణింపు కారణంగా ఆ చిత్రం అఖండ విజయాన్ని

(తరువాయి 7 వ పేజీలో)

భరాటాలు

కొంతమంది తారలు పైకి వచ్చాక పెద్ద పెద్ద కబుర్లు చెబుతూ వుంటారు. కొత్తగా వచ్చిన పత్రికలకు మరీ కొత్త కథలు చెబుతూ వుంటారు. పుట్టుకతో ఐశ్వర్యంలోంచి వూడిపడ్డట్టు కొందరూ, గొప్ప చదువులు చదువుకుందామనుకుని ప్రజల కోరికమీదా పరిశ్రమ అభ్యర్థన మీదా మానుకుని సినిమాల్లో కొచ్చామని కొందరూ ఏమిటో ఏమిటో చెప్పేస్తున్నారు కథలు. ఒక్కసారి వీరిలో కొందరి కథల్ని వెనక్కువెళ్ళి గుర్తుచెయ్యాలన్న ఆలోచనపుట్టి కొందరిజీవితాల్ని గురించీ వాళ్ళిప్పుడలవర్చుకున్న హిపోక్రసీ గురించీ రాయాలనిపించిందిక్కడ. పేర్లు పెట్టి రాయడం బాగుండదుగనుకా చదువుకున్నప్పుడు ఎవరికి వాళ్ళు ఎలాగూ భుజాలు తడుముకుంటారు గనుకా విషయాన్ని రీడర్స్ 'గెస్సింగ్'కు ఒదిలేస్తున్నాను.

* * *

ఆమె యీనాటి ప్రముఖ తార. ఒకప్పుడు ఎవరితో చేరిందో ఎలా చేరిందో గాని మద్రాసుకు తన తొలి వయస్సు ఆధారంగా చేరింది. సెంట్రల్‌లో రిసీవ్ చేసుకున్న ఒక డాఫర్ తేనాంపేట కొబ్బరి తోటల్లో ఒక గుడిసెలో దింపాడు. తల్లి కాక ఆ డాఫర్‌కాక 'బంధువుల' కుర్రాడంటూ ఒకడుండేవాడు 'హంగు'గా. వచ్చిన ఒకటి రెండు మాసాల్లో ఆర్థిక వసతులు సమకూర్చే హంగుదార్లు పెరిగారు. వచ్చింది కేవలం సినిమాల్లో ఛాన్సులకోసం. వేషంకోసం ఏ ఆఫీసుకు వెళ్ళినా ఎవరూ గౌరవంగా ఆప్యాయంగా పలకరించేవారు కారు. చూడగానే అసహ్యించుకునేవారు కూడా పెద్ద పెద్దలన్నవాళ్ళు కొందరు. ఛీఛీ నీకా? వేషాలా? అని ముఖంమీదనే అన్నవాళ్ళు కూడా లేకపోలేదు. పిల్ల నల్లగా వుండేది. ఒక రకం కళ వుండేది. ఎంత నలిగిపోయినా. కాస్త ఒళ్ళు వుండేది. కావాలనుకున్న వాడికి కాస్త కాలక్షేపానికి పనికొస్తుంది. రాగాపోగా నల్లటి ఒంటిమీద చెమటలు కారుతుంటే పౌడరు రుద్దుకునేది. పౌడరూ చెమటా నలుపూ మూడూ కలిసిపోయి ముఖం అసహ్యంగా తయారయేది. ఈ ముఖం చూసి హేమమాలినినీ జయలలితనూ 'కండెమ్' చేసినవాళ్ళు యీమెను ఎలా ఒప్పుకోగలరు తారగా పనికొస్తుందని! అదే జరిగింది. పదిహేను యిరవై రూపాయలతో ప్రారంభమైన 'డైలీ పర్సనల్ బిజినెస్' క్రమంగా ఆర్నెల్లలో వందకీ మూటయాభై కీ పెరిగింది. యీలోగా ఒక ప్రొడక్షన్ పెద్దమనిషి తగిలాడామెకు. నాకు నువ్వు కావాలి, నీ భవిష్యత్తు నేను చూసుకుంటాను' అన్నాడు. అమ్మాయి ఒప్పుకుంది. అమ్మ హాపీగా ఫీలయింది. డాఫర్లు తగ్గారు. ఆఫీసులకు వెళ్ళడం మొదలెట్టింది. ప్రొడక్షన్ పెద్దమనిషి నిర్మాతల కాళ్ళూ చేతులూ పట్టుకునేవాడు. ఇతడి మీదగల గౌరవం కొంతపని చేసింది. ఈలోగా ఆ ప్రొడక్షన్ పెద్దమనిషి కొన్ని ఫొటోలు తీయించాడు. ఆ పిల్లకు పత్రికలవాళ్ళని పరిచయంచేశాడు. పత్రికలవాళ్ళు 'సినిమాకు పనికొస్తుంద'ని చిన్న చిన్నఫొటోలువేసి ఎంతోకొంత 'ఆనందం'కూడా అనుభవించారు. నిర్మాతలు వేషాలిచ్చినా యివ్వకపోయినా ముందుగా 'మందు' పార్టీల సందర్భాల్లో పిల్చుకునేవారు పక్కని కాస్త 'కాలక్షేపం'ఎలాగూ అవసరం గనుక. అలాటి సందర్భాల్లో ఆకంపెనీకి ఒకత్తి చాలదు గనుక అలాటి పిల్లల్ని మరో ముగ్గురు నలుగుర్నికూడా పిల్చేవారు. గదులుచాలక కొంతమంది ఏ ఒకత్తినో యిద్దర్నో ఎత్తుకుపోయి పైన కొట్టాయిల్లోపారేసుకునేవారు.'క్యూ' సిస్టంలో సాగిపోయేవి కార్యకలాపాలు. తెల్లవారిన తర్వాత టాక్సీలువచ్చేవి. పిట్టలు ఎగిరిపోయేవి. ఆ కంపెనీలో ఓ వేషం దొరికింది మనపిల్లకి. ఎంతో ఎగిరి గంతు లేసింది. ఫలానా చిత్రంలో నటిస్తున్నానని పదిమందికీ పత్రికలకూ చెప్పుకుంది. పత్రికలు (అప్పుడు యిన్ని వుండేవికావు) ఆశీర్వదించేవి. ఓ రోజున ఓ నిర్మాత సరైన అందగత్తె లభించక ఆ రాత్రికి యీ పిల్లను పిల్చుకున్నాడు. పక్కనో జర్నలిస్టుకూడా వున్నాడు. 'ఇదేం ఖర్మ నీకు. ఇంతకంటె ఆడది దొరకలేదా?' అన్నాడా జర్నలిస్టు. గుర్రుగా చూసిందాపిల్ల. 'విశ్వామిత్రుడు కుక్కమాంసం తిన్నాడు. అవసరాన్నిబట్టి ఏ సమయానికి ఏది లభ్యమూ దాన్ని అనుభవించి తృప్తిపడాలి' అన్నాడా నిర్మాత. ఇంతలో మరొక అందగత్తెను పట్టుకొచ్చాడు మరొకడు. ఆమెను తన గదిలోకి పొమ్మని యీమెను వెళ్ళిపొమ్మన్నాడు నిర్మాత. యీపిల్ల బిత్తరపోయింది. అవమానం ముఖంలో కందగడ్డలా నిలబడింది. 'పాపం, అదేం పని?' అన్నాడు జర్నలిష్టు. 'అయితేవుండు. యీయనుంటాడులే నీకు' అన్నాడు యీపిల్లతో. ఆ రాత్రి అలాగే గడచిపోయింది. జర్నలిష్టులంటే, అందునా ఆనాటి జర్నలిష్టులంటే అదే మంట యిప్పటికీ ఆమెకు. తను పైకొచ్చిన తర్వాత తన కథలు తెలిసిన వాళ్ళుండకూడదు. వుంటే అవన్నీ చెబుతూ గుర్తుచేస్తూ వుంటారు. వాళ్ళకి మానవత్వం వుండదు. వాళ్ళ రాతలకు అర్థం వుండదు. వాళ్ళపట్ల ఎడ్వాన్స్ అఫెన్సివ్ నేవరు



పరిమళాన్నిబట్టి పువ్వు పేరు చెప్పచ్చు. పిక్కల్నిబట్టి పైనుండే పరువాల్ని వూహించుకోవచ్చు. యీ బ్లౌజు యిలాగే నిగనిగలాడుతోంది దాదాపు దశాబ్దంగా. ఇంతింత అందాలున్నా ఎంతెంత సంపాదించినా యింటద్దె ఎగవెయ్యకుండా వుండలేరు కొందరు. వెన్నిరాడై నిర్మల యీ దశాబ్దంలో మూడిళ్ళు మారిందనీ మూడుచోట్లా ఎగ్గొట్టిందనీ వార్తలు. 'కరుణామయుడు'లో నటిస్తోంది గనుక ఆ క్రీస్తు కాస్త పరివర్తనను ప్రసాదించవచ్చు !

సుప్రీమ్‌కోర్టు లాయర్లో టాప్‌రేంక్ డాక్టర్లోకావలసి విధివశాత్తూ యీఫీల్డులోకి వచ్చిపడ్డారా పాపం!! తేనాంపేట కొబ్బరితోపుల గుడిసెల్లోవున్నదెవరు? గోపాల్‌స్ట్రీట్‌లో వ్యాపారంమీద బ్రతికినదెవరు?

ఏర్పడుతుంది. క్రమంగా ఆ పిల్ల ఆప్రొడక్షన్ పెద్దమనిషి ధర్మమా అని ఓ పొజిషన్‌కు వచ్చింది. ఉన్నతస్థితికి వచ్చింది. సదనాలదగ్గర తోపుడుబండిలో పకోడీలూ కారాబూందీ అమ్ముకున్న అయిన వాళ్ళు అన్నిటినీ తీర్చిదిద్దటానికి ముందుకొచ్చారు. 'దీనిపక్కనా? నేనా? నటించడమా?' అన్నవాళ్ళందరూ 'అమ్మా! మహానటి' అన్నారు. చెమటతో పౌడరు కలిసిపోయిన ముఖాన్ని చూసి అసహ్యించుకున్న పెద్ద నిర్మాతలెందరో 'కాల్‌షీట్ల'కు క్యూలో నిలబడ్డారు. నిలబడవలసిందే. ప్రతిమనిషిలోనూ ఒకటేలంటు వుంటుంది. ఎన్ని అవరోధాలు వచ్చినా అది ఏదోనాడు బైటపడకపోదు. "మాది సమున్నత కుటుంబం. ప్రజలకోరిక మీదా పరిశ్రమ రిక్వెష్టుమీదా నటిగా వచ్చాను" అన్న పోజుపెడితేనే అసహ్యం కలుగుతుంది!

* * *

ఎర్రగా బుర్రగా చక్కటి పలువరస గల ఓ పెళ్ళయిన పిల్లను మద్రాసుకు సినిమా ఆశ చూపించి కొట్టుకు చక్కావచ్చాడు పక్కింటి కుర్రాడొకడు ఒకానొకనాడు. ఈ కుర్రాడికీ పెళ్ళయింది. పెళ్ళాన్ని ఒదిలేసి తనూ, మొగుణ్ణి ఒదిలేసి ఆమెగారూ దిగారు 'కళా' హృదయాలు పెల్లుబకగా! మద్రాసులో కొత్తగాదిగే యీబాపతు వాళ్ళకి ఆ రోజుల్లో యిల్లన్నది అంత సులువుగా దొరికేదికాదు. అందునా సినిమాలకోసం వచ్చేవాళ్ళంటే చాలా చిన్నచూపు ఆ రోజుల్లో. కాగా ఏ తోపుల్లోనో ఓ గుడిసె మాత్రమే గతి అయేది. ఆర్నెల్లతర్వాత

పిరుదులు లేకపోతే దూది కుక్కి పైకి తెచ్చిన వాళ్ళంటే పడదు: ఎక్కణ్ణుంచో 'ఎత్తుకొచ్చిన' మొగుడు పైకొచ్చాక పనికిరాడు: తమజీవితాలు చదివినజర్నలిస్టులంటేమంట: ఎందుకీహిపోక్రసీ

కాస్త 'సంపాదించి' కూడబెట్టుకున్న తర్వాత ఆ పిల్లకూ తనకూ ఓ చిన్నయిల్లు తీసుకోగలిగాడు సాదుల్లా స్ట్రీట్‌లో. పిల్ల వయసులో చిన్నది. కాగా నిర్మాతలు అంతగా ఎంకరేజ్ చెయ్యలేదు. పైగా కాస్త బెదురుగొడ్డు. మరీ అటూ యిటూ కాని విగ్రహాన్ని అంతగా ఆమోదించలేరు మనవాళ్ళు. కాగా అదో పెద్ద సమస్య అయింది. కేవలం 'కాయ' కష్టం మీదే బ్రతుకులు సాగించే వారు యిద్దరూ. ఆమె తన భార్య అని అతడు చెప్పుకునేవాడు. అతడు తన భర్త అని ఆమె చెప్పుకునేది. ఆ పిల్లకి ఓ వరస చెల్లెలు కూడా వుండేది. చెల్లెలు కనుక మరికొంత చిన్న వయస్సు. మరికొంచెం కళగా వుండేది. ఆ భర్త యిద్దరికీ "బిజినెస్" తెచ్చేవాడు. హాయిగానే గడిచేవి రోజులు. క్రమంగా అప్పుడున్న జర్నలిస్టుల్ని ఒకళ్ళిద్దర్ని చేర్చుకున్నాడు కొంపకు. వాళ్ళూ వీళ్ళూ పగలు హాయిగా పేకాడుకుంటూనో కేరమ్స్ ఆడుకుంటూనో మరో మంచి "ఆట" ఏదైనా ఆడుకుంటూనో గడిపేసేవారు. ఎంత ప్రయత్నించినా వేషాలు రాకపోవడానికి కారణాలు చెప్పుకున్నాడు జర్నలిస్టులతో ఆ భర్త. జర్నలిస్టులకి కూడా ఆ పిల్లలమీద ఒకరకం "యిది" ఏర్పడింది గనుక వాళ్ళు అభయమిచ్చారు. ఓరోజున ఓనిర్మాత యీజర్నలిస్టుల్లో ఒకరితో తన చిత్రంలో ఒక పాత్రకు ఒక అమ్మాయి కావాలనీ ఆ అమ్మాయి అంతగా వయస్సొచ్చిన దానిగా వుండకూడదనీ, మరీ పెద్ద మనిషికాని చిన్నపిల్ల కూడా కాకూడదనీ చెప్పుకున్నాడు. జర్నలిస్టు యీపిల్లల్లో పెద్దదాన్ని పంపించాడు. యీపిల్లకు సరిగ్గా అదే వయస్సు (నిర్మాత చెప్పిన ప్రకారం) వుందిగాని బొత్తిగా పిర్రలులేవు. జర్నలిస్టుకి ఒక థాట్ వచ్చింది. వెంటనే భర్తను బజారుకు పంపించి కాకీనిక్కరు ఒకటి పొట్టిగా కుట్టించి తెప్పించాడు. సూదీ దారం పుచ్చుకుని ఆ నిక్కర్లో మెత్తగా దూది కుక్కి కుట్టేశాడు. అది వేసుకుని దానిమీద పట్టు లంగా వేసుకోమన్నాడు. తక్కిన అవయవాల హంగులన్నీ తీర్చిదిద్దాడు. బ్రహ్మాండంగా తయారైనాయి వెనుక ఎత్తులూ ముందు ఎత్తులూ కూడా! 'పోయిరా. ఛాన్సు నీదే' అన్నాడు. 'భర్త' మురిసిపోయాడు భారల్యో ఏర్పడ్డ కొత్త ఎదుగుదల చూసి! ఆపిల్ల ఆ నిర్మాత ఆఫీసుకు వెళ్ళింది. అడ్వాన్స్ అంటూ యిచ్చిన చెక్కుతో తిరిగి వచ్చింది. ఆ డబ్బుతో బ్రాందీ బాటిల్ ఒకటి పట్టుకొచ్చాడు భర్త. రాత్రి తొందరగా తెల్లారిపోయింది ఏది ఏమూలకి తన్నేశారో తెలియకుండా జర్నలిష్టులూ పిల్లలూ.

షూటింగ్ స్టార్టయింది. ఆ పిల్ల పాత్ర చాలా ప్రాధాన్యత గలది. ప్రారంభోత్సవానికి వచ్చిన ముగ్గురు నలుగురు నిర్మాతలు అక్కడే యిచ్చేశారు ఆమెకు మరో మూడు నాలుగు వేషాలు. క్రమంగా అంతస్తు పెరిగింది. ఇల్లు మారింది. 'మొగుణ్ణి' పొమ్మంది. మొగుడు లబోమన్నాడు. జర్నలిష్టులు 'అన్యాయం' అన్నారు. 'బయటకుపొండి' అంది వాళ్ళని కూడా. 'చెల్లెలు' పిల్ల దానంతట అదే యిల్లు మారి మరోచోట 'దుకాణం' పెట్టింది. ఆ దుకాణంకూడా అభివృద్ధిలోకి వచ్చింది. ఒక నిర్మాత ఆమెను కన్నడ తారను చేశాడు. ఆమెను కథానాయికగావేసి ఓ తెలుగు చిత్రం ప్రారంభించాడు రెండు లక్షల పెట్టుబడితో. చిత్రం ప్రారంభం కాకుండానే పెట్టుబడి అయిపోయింది. తర్వాత అతడికి గుడ్‌బై కొట్టేసి ఆపిల్ల లక్ష రూపాయలుపెట్టి ఓ బంగళాకొనుక్కుంది. యిప్పుడు రోజుకి వెయ్యా రెండువేలూ సంపాదన!

పోతే అక్క సంగతి—

మంచి పేరు తెచ్చుకుంది. మంచి నటి అనిపించుకుంది. అనిపించుకుంటోంది. చిత్రానికి కనీసం యాభై వేలు పుచ్చుకుంటోంది. ఓ మదించిన నిర్మాత దాసుడైపోయాడు. ఇల్లు కొనిచ్చాడు. ఒళ్ళంతా నగలూ యిల్లంతా 'అమ్మా' అని పిలిచే వాళ్ళూ. "నాన్నగారు మిల్టరీ కమేండర్‌గా పనిచేసేవార"నీ "అమ్మ చాలా గొప్పింటి బిడ్డ" అనీ "డాక్టరు చదువుదామనుకుని యాక్టరుగా వచ్చేశాన"నీ "ఇప్పుడప్పుడే పెళ్ళి ఆలోచన లేద"నీ ఎన్నో చెప్పింది తర్వాత కొత్తగా వచ్చిన పత్రికలతో. ఒకప్పుడు పట్టులంగాలోని పిర్రలకు కాకీ నిక్కరు ఏర్పాటుచేసి, అంపులో దూది కుక్కి, తొలిసారిగా ఒక నిర్మాత ఆఫీసుకుపంపించి, ఆ అడ్వాన్స్‌తో మందు కొట్టి, ముక్తాయింపుగా మూడు దరువులు వేసిన జర్నలిస్టులకు 'మర్యాద' తెలియదంటుందిప్పుడామె. 'మీ నాన్నగారు మిల్టరీ కమేండరా? మీ అమ్మగారు గొప్పింటి బిడ్డా? ఇంతకి నీ సోకాల్డ్ మొగుడెక్కడున్నాడిప్పుడు? అని అడుగుతారనీ పదిమందికీ చెబుతారనీ కాస్త భయం. ప్రత్యామ్నాయంగా తనే ముందుగా 'అఫెన్స్'కు తలబడడం! అభాండాలు విసరడం!

* * *



సినిమా తారల అవయవాల్లో దేనికంటె ఏది పెద్దదో తెలియకుండా పోతోందీమధ్య. బొడ్డే యింతింత వుంటుంటే తక్కినదాన్నిగురించి ఏంచెప్పగలమింక! జనతా అధికారంలోకి వచ్చాక ఫారిన్ బ్లేడ్లు బ్లాక్‌మార్కెట్లో దొరుకుతున్నాయన్న సత్యాన్ని నిరూపిస్తోందిక్కడ మనకు హాలం. రాజేశ్వరి చిత్రవారి 'తల్లే చల్లని దైవం'లో కొల్చుకోవచ్చు ప్రేక్షకులకు ఆయాపరిధుల్నీ పరువాల్నీ!

'లాయరో' డాక్టరో' కావలసి పొరవాటున 'విధివశాత్తు' యీ ఫిలిం ఫీల్డ్‌లోకి వచ్చి తారగా వెలుగుతున్న మరొక పొడుగాటి సుందరాంగి సంగతి—

ఆ రోజుల్లో జర్నలిస్టులకు ఒక విలువా ఒక వ్యక్తిత్వమూ వుండేవి. పరిశ్రమలో వారికొక స్థానంవుండేది. నిర్మాణరంగంలో వారి సలహా సంప్రదింపులు అవసరం అయేవి. నిర్మాతలు కడు సన్నిహితంగా వుండేవారు. ఆ పొడుగాటితారను (అప్పట్లో తారకాదు) ఒక 'భారీనిర్మాత' వుంచుకున్నాడు గోపాల్‌స్ట్రీట్‌లో. అప్పుడా పిల్ల పేరు సాక్షాత్తు 'భూదేవి'. ఓ జర్నలిస్టును ఆ పిల్ల యింటికి డిన్నరుకు లాక్కువెళ్ళాడు ఆ నిర్మాత. "యీయన పెద్ద జర్నలిష్టు. తల్చుకుంటే ఏదైనా చెయ్యగలడు" అంటూ గొప్పగా పరిచయంచేశాడు ఆ పిల్లకి. బీరువాలో బాటిల్‌తీసి డైనింగ్ టేబిల్‌మీద మూడుగ్లాసులు సిద్ధంచేశాడు. పిల్ల పసందుగా వుంది. సన్నంగా నాజూగ్గా సుతిమెత్తని ఎత్తులతో బంగారుబొమ్మలా వుంది. చూడగానే గొప్పతార కాగలదనిపించింది జర్నలిష్టుబుర్రకి. పల్చని లంగాలో కదలాడే పొడుగాటి కాళ్ళను పదేపదే చూసీచూడకుండా కూర్చున్నాడు. ఇలాటి పిల్ల పొందేపొందు అనుకున్నాడు. నిర్మాత పరిచయంకూడా ఘనంగానే చేశాడు కాబట్టి అదృష్టం ఆట్టేదూరంలో లేదనుకున్నాడు. ముగ్గురూ గ్లాసులు ఎత్తాక 'ఛీర్స్' చెప్పాడు నిర్మాత తనగ్లాసు పైకెత్తి. సిగ్గుసిగ్గుగా సిప్ చేసిందాపిల్ల చేపకళ్ళతోశంఖంలాటి చక్కని మెడతో కొంతులుకులుకుతూ. తర్వాత డిన్నరు. నిర్మాత వినకుండా 'వస్తూవుండండి' అంది ఆప్యాయంగా. నిర్మాత కార్లో వెళ్ళిపోయాడు జర్నలిష్టు. మూడోరోజున మళ్ళీవెళ్ళాడు. 'నిన్ననే వస్తారనుకున్నాను' అంది ఆ పిల్ల మురిపెంగా ముఖంపెట్టి.

'నిన్ననే వస్తే తేలికైపోనా!' అనుకున్నాడు జర్నలిష్టు తనలో తనే. నిర్మాత 'ఊరికి వెళ్ళారు' అంది ఆటంకంలేదన్నట్టుగా. "ఏంచేస్తారో, మిమ్మల్నే నమ్ముకున్నాను" అంది గారంగా పనైపోయిన తర్వాత పక్కలో మీదకు వాలి. అత్యంత ఆత్మీయంగా యిచ్చిన సుఖానికి మురిసిపోయాడు జర్నలిష్టు. కొన్నాళ్ళు గడిచాయి అలా. ఒకరోజున ఒక ప్రముఖ నిర్మాతకు రికమెండ్‌చేసి అఫీసుకు పంపించాడు ఆమెను. ఆ నిర్మాతకు నచ్చలేదామె. మెడ పొడుగన్నాడు. ముఖం కోల అన్నాడు. మాట పీల అన్నాడు. ఏవేవో చెప్పాడు డిస్‌క్వాలిఫికేషన్స్. తనపత్రికలో ఆమెబొమ్మలు వేశాడు జర్నలిష్టు. ఆ బొమ్మలుచూసి దర్శకుడు శ్రీధర్ ఆపిల్ల ఎవరని జర్నలిష్టుకు ఫోన్‌చేశాడు. ఆ తర్వాత ఆ పిల్ల పెద్ద తార అయిపోయింది. పేరు మార్చుకుంది. మరి నాలుగు చిత్రాలు వచ్చాయి. వుంచుకున్న నిర్మాతకు గుడ్‌బై కొట్టింది. తను "అంతెత్తునుంచి అనుకోకుండా యీ ఫీల్డులోకి వచ్చా"నంది పత్రికలకు యింటర్వ్యూలు యిస్తూ! గమ్మ •

(తరువాయి 7 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

కొండవేటి బాలయ్య—సీతారంపురం

ప్రధాని, మొరార్జీకి లిక్కర్ పడదాస్వామీ! ఒకటే ప్రొహిబిషన్ ప్రొహిబిషన్ అంటు డున్నా ?

ఆయన ప్రజలకి చెయ్యగలిగింది అదొక్కటే ప్రస్తుతం. ట్రేడర్స్‌కి ధరలు తగ్గించమని వార్నింగులిచ్చారు. వాళ్ళు మరింత పెంచేశారు. ప్రజా స్వామ్యంలో ప్రొహిబిషన్ తప్ప మరొకటి రాణించదు!

మందు లేకపోతే మీనుంచి మంచి మంచి జవాబులు రావనుకుంటాను?

వస్తాయి. కాని కాస్త అది జతపడితే ఓమాట కోసం వెతుక్కో నక్కర్లేదు ఏది రావాలో అదొచ్చి డాన్స్ పోజొకటి కొట్టి అందంగా సుందరంగా నిలబడుతుంది కళ్ళముందు!

ఎన్నికల్లో మీరు పోటీచేస్తే మీ 'గుర్తు' బ్రాందీ బాటిల్ అనుకుంటాను?

పక్కనో పెళపెళ్ళాడే పిల్లకూడా!

సయ్యద్ అబ్దుల్‌నబి—కరీంనగర్

శర్మాజీ! కాగడాను ఏ ఆశయంతో స్థాపించారు ?

ఆశలూ ఆశయాలూ వికసించని వయస్సులో ప్రారంభించాను. ఇప్పుడు కూడా అలాంటి మర్యాదేదీ ఏర్పడ లేదు!

లంచగొండితనాన్ని రూపు మాపడానికి నేను ఒక సలహా సూచిస్తాను. ఫలానా పని చేసిపెట్టినందుకు ఇంత జీతంగల ఉద్యోగి యింత మొత్తం లంచంగాపుచ్చుకోవచ్చు నని ప్రభుత్వమే సూచించాలి. ఎలావుంది నా సలహా ?

అంతే పుచ్చుకుంటున్నారు. అంతకంటె ఎక్కువెవడూ పుచ్చుకోవడంలేదు. ఇందిరాగాంధీ భక్తులంతా ప్రభుత్వంలో వుండి వుంటే యీపాటికి అది కూడా చేసేసి వుండేవారు! ఉద్యోగులు దురదృష్టవంతులు!

దండాబత్తిన శచీదేవి—పాలకొల్లు

మంచి చిత్రాలు రావాలంటే ముందు ప్రేక్షకుల అభిరుచి మారాలన్నారు అక్కినేని. ఎప్పుడు మారుతుంది ప్రేక్షకుల అభిరుచి?

స్టెప్పూ గంతులూ చిందులూ చుట్టూ కాస్త సెక్సున్న సుందరాంగులూ ఆన్నీ అందరూ నమసిన తర్వాత!

ఓ మనిషి తిరిగిచూడు వంటి చిత్రంలో అలాటి పాత్రల్లో ఏ ఒక్కసైనా వేస్తారా అక్కినేనిని అడిగితే?

అలాటి పాత్రల్లో ఆయన్ని చూడ్డానికి అలవాటు పడలేదు మనవాళ్ళు. ఆయన పక్కని పదహారు పదిహేడేళ్ళ ఆడపిల్లల్ని చూడ్డానికీ ఆయన దుప్పట్లోకి లాక్కుంటే ఆనందించడానికీ అలవాటు పడ్డారు. ఆయనతో ఆ చిత్రం తీసుంటే శేషగిరిరావుగార్లాగే హాస్పిటల్లో అడ్మిట్ ఆయివుండేవారు దిడ్డి శ్రీ హరిరావుగారు!

ఎన్. లక్ష్మణరావు—బెర్హాన్‌పూర్

కాగడాను మీరెందుకు వేస్తున్నారు? మేమెందుకు చదువుతున్నాం?

వెయ్యడం వేయించుకోవడం అన్నది కేవలం సంతృప్తికీ సుఖానికీమాత్రమే. అంతకుమించింది ఏముండాలి గనుక!

పి. రామనాధరావు—నేలకొండపల్లి

ఈమధ్య నేను ఓ కాలేజీ లెక్చరర్‌గారింటికి వెళ్ళాను. ఆయన వున్నాడోలేడో తెలియదుగాని ఓ పదహారేళ్ళ హేమలత పైట జారిపోయి ఎత్తులు బుసలుకొడుతుంటే లంగాపైపైకి పోవడం చూసుకోకుండా పుస్తకం చదివేసుకుంటోంది. ఒక్కసారి ఒళ్ళంతా జలదరించింది. ఆ సందర్భంలో మీరే వుంటే ఏం చేసేవారు?

అమాంతం మీద పడితే అరిచి అల్లరి చేస్తుంది. జనంచేరి వీపు దుమ్ము దులిపేస్తారు. ముందు కాస్త చప్పుడు చేసి ఆపిల్ల అదిరిపడి ఒళ్ళు సర్దుకుని లేచేలాచేసి నాన్నగారున్నారా అని అడిగి ఓచిరునవ్వునవ్వి ఒళ్ళంతా కళ్ళతోతడిమి ఆమెక్కూడా కాస్త అదో భావం కలిగే స్థితిలోకి తెచ్చి 'కూర్చోండి' అనిపించుకోవాలి. నాన్నగారు లేకపోయినా 'కూర్చోండి' అందంటే తర్వాత సంగతి మరోసారి చూసుకోవచ్చు. మన పర్సనాలిటీ బాగుంది, కుర్రాడు బాగున్నాడు. బాగా చూశాడు చిలిపిఘటం అనుకుందా అంతా సులువే. మన ముఖం తేళ్ళం ముఖమైతే ఆమె రెస్పాన్సు కూడా ఏహ్యంగానే వుంటుంది!

ఆర్. శ్రీరామచంద్రమూర్తి-వినుకొండ

ఎన్ని బిరుదులైనా యివ్వండి. ఏమైనా చెప్పండి. వాణిశ్రీ మాత్రం అందగత్తె కాదు. ఏమంటారు?

పెద్ద అందగత్తెకాదు. ఏదో ఒకరకం అందంలేని ఆడదుండదు! వాణిశ్రీ పెర్‌పెక్టు ఆడది!

ఆ రోజుల్లో రామారావూ నాగేశ్వరరావూ జయలలితతో ఎన్నో చిత్రాలు చేశారు. ఇప్పుడెందుకు ఆమెను మరచిపోయినట్టు?

కుర్రవాళ్ళు కావాలనుకునే పిల్లల్ని పెద్దవాళ్ళు చేరదియ్యరు. కాంట్రాక్టు బయటపెట్టేస్తారు వుండబట్టలేక కొంద రాడపిల్లలు. అందునా జయలలిత పరమ చిలిపి ఘటం!



ఆకలి దహించుకుపోయే మగవాడు ముందుగా ఏ భాగాలమీద దురాక్రమణ జరపబోతాడో ఆ భాగాల్ని అతడికి చిక్కకుండా ఆ పక్కకో యీ పక్కకో తిప్పేసి జాగ్రత్త పడుతూనే వుంటుంది ఆడది. ప్రభ చాలా నేచురల్‌గా తప్పించుకుందుకు యత్నిస్తోందిక్కడ. తన కాళ్ళతో ఆమెకాళ్ళను వెనుకనుంచి ఒక్క తన్ను తన్నితే ఆమె వెల్లకిలా పడుతుందన్న సూక్ష్మజ్ఞానం పైటర్ రామారావు కెందుకు స్ఫురించడంలేదో మరి ! కొంతమందికి బలంవుంటుందేగాని బుర్రవుండదు! రాజేశ్వరి చిత్రవారి 'తల్లే చల్లనిదైవం'లో చూడచ్చు యీ పసందైన విందు!

నలభైయ్యేళ్ళు దాటుతున్నా ఇప్పుడప్పుడే పెళ్ళి ఆలోచన లేదంటుంది తార. మరి ఎప్పుడొస్తుంది ఆ ఆలోచన?

చుట్టూ చేరి తెగమేస్తున్న వాళ్ళందరూ స్వార్థపరులనీ తన శ్రేయోభిలాషులుకారనీ స్పష్టంగా తేలిపోయాక!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

మానవత్వం లేని మనుషులంటే తనకు భయంలేదనీ, బురదలోకి రాయి విసరడం మంచిది కాదన్నదే తన భావమనీ వెల్లడించింది వాణిశ్రీ ఒక పత్రికలో. మిమ్మల్ని బురదతో పోల్చింది. మీ జవాబు?

పిచ్చిపిల్ల ! తొందరగా బైటపడాలి అందులోంచి! ఆమనస్సంటే నాకెంతో యిష్టం!

కృష్ణ విజయనిర్మలలతో మీకున్న ప్రత్యేకాభిమానాన్ని కూడా విడనాడి ఆనాడు వాణిశ్రీని సమర్థించారు. మెచ్చుకున్నాము మీ వ్యక్తిత్వానికి. ఇప్పుడామె జవాబులు (మీమీద) అసహ్యాన్ని కలిగిస్తున్నాయి. ఏం చెయ్యమంటారు మమ్మల్ని?

ప్రజాభిమానం తమకి మాత్రమే వుందనుకోవడం తారలకు మామూలు. ఏమీ చెయ్యక్కర్లేదు. ఆమెదారికి ఆమెను ఒదిలేసి అలాగే రాసుకోమందాం. చిత్రాలూ పాత్రలూ వాటిమంచెతడ్డలూ మరచిపోయి!

ద్వేషిస్తూనే ప్రేమించడం సాధ్యమా?

నిజానికదే బ్రతుకుతుంది కలకాలం. ద్వేషంలోంచి తప్ప ఎదుటివాళ్ళ ప్రకృతిని సవ్యంగా అర్థం చేసుకోలేం!

చిలకమ్మ చెప్పిందిలో సంగీతలాగ మీ స్నేహితుడి ఆక్క ఒకామె మీకు అలాగే తటస్థపడితే మీరేంచేస్తారు?

అంతకుముందే ఆమెకు పెళ్ళయిపోయివుంటే పెళ్ళిబాధ్యతా పోషణ బాధ్యతా మనకుండవు. ఆమెకు పెళ్ళి అయివుండక పోతే పెళ్ళి కొడుకు వచ్చేంత వరకూ ఖచ్చితంగా కోపరేషన్ యిస్తానంటాను. సుఖాన వున్న ప్రాణాన్ని ప్రేమలపేరుతో లాంచీ ఎక్కించి కష్టాలు కొనితెచ్చుకోను. మనదంతా కోపరేషన్ ఉద్యమం మాత్రమే!

సంగీతకంటే శ్రీప్రియ (చిలకమ్మచెప్పిందిలో) అందకత్తెకాదు. తనను ప్రేమిస్తున్న వ్యక్తి తనంతటి అందగత్తెను గాలికి వొదిలేసి పనిపిల్ల శ్రీప్రియకు కడుపు తెచ్చాడంటే ఎలా నమ్మింది సంగీత? ఇది సహజం కాదంటాను. ఏమంటారు?

సాధారణంగా మగవాడి బుద్ధి కాస్త కుక్కబుద్ధీ కాస్తకోతిబుద్ధీ. సొంతానికెంత పసందైన విందున్నా 'నేటికీ నారి చాలును' అనుకుంటూవుంటాడు

ఎడిటర్స్ మెయిల్



తడిసినకొద్దీ వేడెక్కుతూవుంటాయి వయస్సులో వున్నవాళ్ళ స్పేర్‌పార్ట్సు, పెరుగుట విరుగుట కొరకే అన్నట్టు తడవడం అన్నది తడిపించుకుందుకే మరి. తడిసినప్పుడు తొడలు మరింత పెళుసెక్కి పెళపెళ్ళాడతాయన్న సత్యాన్ని నిరూపిస్తోం దిక్కడ శారద. 'ఈనారీమణి నునుతొడ లేనుగుతుండములెగాని—'అన్న మహాకవి వర్ణన యీమెను గురించే కావచ్చు. 'ఇంద్రధనుస్సు'లో చూస్తారు ప్రేక్షకులు వయస్సుతోబాటు తొడల్ని కూడా ఎంతబాగా పెంచుకుందో!

ఎక్కడో దేన్నో కాస్త కక్కుర్తిపడి. ఎవర్తినైనా ప్రేమిస్తే అదేదో అక్కడే కక్కుకోవాలని ఎక్కడుంది— యిక్కడ ప్రేమించి సరదాకోసం అక్కడ కాస్త కిందా మీదా పడకూడదా? సంగీత పాత్ర సర్వ సహజంగా వుంది!!

సరిగ్గా శ్రీప్రియలాంటి పడుచుపిల్లే మీ యింటికి పనిమనిషిగా వస్తే అదేచేస్తారు అంది మీ పాఠకురాలు ఒకామె "చిలకమ్మ చెప్పింది" చూస్తూ. ఏమంటారు?

నా బుద్ధి సరిగ్గా అర్థం చేసుకోలేదు నా పాఠకురాలు. నేను అదే చేసినా అలా మాత్రం చెయ్యను. వంటచేసి అంట్లుతోమి మకిలిగా మురిగ్గా వున్న పిల్ల ఎంతపిటపిటలాడినా చటుక్కున తొందర పడ్డం సరైన పేసు కాదు. సబ్బిచ్చి శుభ్రంగా స్నానం చేసిరమ్మని సంగీతమిచ్చి నాజుగ్గా లాక్కుంటాను డన్‌లపిల్లో డబుల్ బెడ్ మీదకి. నాకేంఖర్మ గొడ్లసావిట్లో గబుక్కున మీద పడ్డానికి?!

పి. వి. రామనాథరావు—ఖమ్మం

పట్టువదలని విక్రమార్కుడు ఎప్పటిలాగే స్మశానంకేసి నడవసాగాడు అన్నట్టు వచ్చిన ప్రశ్నలన్నిటికీ జవాబు లిస్తారా? లేక కొన్నిటిని చెత్తబుట్టలో పారేస్తారా?

నా పాఠకులందరూ చక్కటి ప్రశ్నలే వేస్తారు. నాచెత్తబుట్టకి ఆకలితక్కువ. రాగాపోగా జవాబు లివ్వబడ్డ ప్రశ్నలే మళ్ళీ మళ్ళీ వేస్తూవుంటారు కొందరు మీలాగ. అవి బుట్టలో పడక తప్పదు మరి!

శర్మాజీ! నేను కవితలూ కథలూ వ్రాయగలను. కార్టూనిస్టుగా కూడా పత్రికా లోకానికి పరిచయమయాను. మీరు కార్టూన్లకూ కథలకూ ప్రాముఖ్యత నిస్తారా?

ఇది కథల పత్రికకాదు. కనుక కథలు అనవసరం. కాగడాకు సినిమా కార్టూనులూ 'కిష్కింధ'కు పొలిటికల్ కార్టూన్లూ పంపండి. మీకే కాదు మీలాటి ప్రతిభావంతులందరికీ కూడా యిదే నా అభ్యర్థన. సుస్వాగతం!

విజయకుమార్‌ను పెళ్ళాడిన మంజుల అతడి మొదటి భార్యతోనూ ఆబిడ్డలతోనూ కలిసి అదే యింట్లో వుంటుందట, ఇది సాధ్యమా ?

అది యీమె గొప్పకాదు. ఆపెళ్ళాం గొప్ప. మహా యిల్లాలు. మామూలు కొంపల్లో వుండరంతటి "త్యాగ" మూర్తులు !

నా ప్రశ్నలకు సంతృప్తికరమైన జవాబు లిస్తే నేను మద్రాసు వచ్చేప్పుడు మీకు మీ సువిశాల సుందరి మంజుల్ని మించిన అందగత్తెను బహుమానంగా తెస్తాను. సరేనా?

మామంజుల సువిశాల సుందరి. అంతవరకూ నిజం. అంతకంటె సువిశాల సుందరైతే మాత్రం మీకో దండం. నాకొద్దు!

ఈర్ల సోమేశ్వరరావు—విజయవాడ

ఇదివరకే చెప్పాను మీకు. ఓ అమ్మాయి వుంది. నాకేసి తదేకంగా చూస్తుంది. కొంచెం కొంచెం నవ్వుతుంది. నాకు ధైర్యం చాలడంలేదు. మీరేదారి చూపాలి మా యిద్దరికీ. ఏమంటారు?

తప్పకుండా. పరోపకారం అంటే చెవి కోసుకుంటాను నేను. ఇక్కడికి పంపించండి. మాట్లాడి ఏర్పాటుచేసి సంతృప్తిగా పంపించేస్తాను మళ్ళీ మీ దగ్గరకు!

దీపకీ రాజశ్రీకీ దగ్గర పోలికలు కనిపిస్తున్నాయి. ఏమిటి కారణం?

ఇద్దరి నవ్వులోనూ 'నటన' కనిపిస్తుంది. ఇద్దరి చూపులూ ఒకలాగే వుంటాయి కాంతి ఎక్కువా జీవం తక్కువాగా! రాగాపోగా ఒక్కటే తేడా. అక్కడ అమ్మ యిక్కడ అక్క అడ్డుంటారు. వాళ్ళు వాళ్ళ జీవితాలకి ఎడ్వైజర్సు. వాళ్ళ బిజినెస్‌కి రిజిష్ట్రాఫీసులు! స్టాంప్ డ్యూటీ కాస్త జాస్తీ!!

జగపతీవారు అక్కినేనినీ రామారావునీ యిద్దర్నీవేసి చిత్రం తీస్తారట. నిజమేనా?

కృష్ణ నలుగుర్నీ వేసి తీస్తాడన్నది తాజా వార్త. జగపతీవారు యిద్దర్ని వెయ్యడంలో విశేషమేముందింక!

ఎల్పుల అంజన్‌కుమార్—నిజామాబాద్

పగటికలలకూ రాత్రికలలకూ తేడాఏమిటి?

అజీర్ణానికి ప్రతిరూపాలు పగటికలలు. మీ లుంగీ మీరే ఉతుక్కునేలా చేసేవి రాత్రికలలు. రెండూ మంచివికావు మగాడికి! కలలు రాకుండా కాలక్షేపం చెయ్యగలిగిందే సరైన జీవితం. అందుకు ప్రయత్నించండి!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

మిగతా పత్రికలతో పోల్చుకుంటే కాగడా వెల అధికం. ఎందుచేత?

గోదావరి ఒడ్డుకేసిపోతే అక్కడందరిదీ అటూ యిటూగా ఒకేరేటు వుంటుంది. మెరకవీధికేసిపోతే కాస్త ఖర్చెక్కువకాక తప్పదు. అదీయిదీ కాదనుకుంటే ఓపికుంటే పసందైన పంతులమ్మే దొరుకుతుంది రెండొందలొక రోజున మనవి కావనుకుంటే. అందరికి అన్నిటికీ ఎప్పుడూ ఒకే రేటు వుండదెక్కడా!!

హస్తప్రయోగంవల్ల ఏ అనర్థాలూ రావని పెద్దపెద్ద డాక్టర్లు మొత్తుకుంటుంటే యింకా కుమారస్వామిదేవరగారు ఆ అనర్థాల్ని నేను నయంచేస్తాననడంలో అర్థం?

హస్త ప్రయోగంవల్ల అనర్థం లేదా? ఎవడా డాక్టరు అలా చెప్పింది! దానికి అలవాటు పడ్డవాడు క్రమంగా పురుషత్వమే పోగొట్టుకుంటాడు. ఆడదొస్తే ఆ తర్వాత చీర ఖరాబు చెయ్యడానికిపనికొస్తాడే తప్పపట్టుమని పది ఊపు లూపడానికి పనికిరాడు!

నా ఉద్యోగం వదిలేసి తిన్నగా వున్నవి చేత్తో పట్టుకుని వచ్చేస్తాను. మీ దగ్గరుంటాను. ఏమంటారు?

సుస్వాగతం! నావికూడా మీచేతుల్లో పెట్టేసి మీకంటె నిశ్చింతంగావుంటాను!

శర్మాజీ! మీకు ఏహీరోయినంటే యిష్టం. ఎప్పుడైనా ఎవర్ని గురించైనా కలలు కన్నారా?

సరైన జ్ఞానం రానంతవరకూ సంపాదన ఎరగనంతవరకూ అందర్ని గురించీ కన్నాను. మంజుల వచ్చిన తర్వాత అందర్నీ ఆ మధ్యలో పారేసి ఆనందిస్తున్నాను. నా కిష్టమైన దాన్ని దేన్నయినాచూకోసుగలనక్కడ. అంతంతలావులూ వెడల్పులూవున్న కె. ఆర్. విజయలూ న్నంగా బక్కచిక్కిపోయిన పొడుగాటి కాంచనలూ అందర్నీ అక్కడే కలుసుకుంటూ వుంటాను ఎవరెప్పుడు కావాలనుకుంటే అప్పుడువాళ్ళనిపట్టుకొచ్చిపారేసుకుని! తారలేంఖర్మ యీ మధ్య రుక్సానాలూ జీనత్‌లూ అప్పుడప్పుడు కాండీలు కూడా పచ్చడై శుభ్రంగా నలిగిపోతున్నారక్కడ! ఏ లోటూ లేనప్పుడు కలలెందుకు ఖర్మ !!

ఎస్. ఆర్. స్వామి—రాజమండ్రి

వ్యాపార చిత్రం అంటే ఏమిటి? బడ్జట్ చిత్రం అంటే ఏమిటి?

వ్యాపార చిత్రమంటే పెద్ద హీరోని వేసి పాతిక ముప్ఫయ్ లక్షలు ఖర్చుపెట్టి తీసే ఫ్లాపు. బడ్జట్ చిత్రమంటే పెళ్ళాం వూళ్ళోలేనప్పుడు పదిరూపాయలు చేతిలోపెట్టి పనిమనిషిని వాడేసుకోవడం లాటిది. యీ రెండోరకం

(తరువాయి 11 వ పేజీలో)

సినిమా

ప్రఖ్యాత సినీతారల కాంబినేషన్: గొప్ప నాటక రాజము: చాణుక్య చంద్రగుప్త!

చాణుక్య చంద్రగుప్త చూడకముందు కొందరి కొందరికి కొన్ని కొన్ని అభిప్రాయాలున్నాయి. ఎవరి అభిప్రాయాలూ కరక్టు కాదనిపించింది చిత్రం చూశాక. రామారావూ నాగేశ్వరావూ యిద్దరూ ఒకే చిత్రంలో నటించినప్పుడల్లా మార్కులు రామారావుగారివే కనుక యీ చిత్రంలో కూడా అక్కినేని తప్పక ఓడిపోతాడని పలువురి నమ్మకం. అది వమ్ముచేశాడాయన వున్నట్టుంది! ఎన్. టి. ఆర్. అదనం మార్కులు సాధించుకోలేదు సరిగదా విఠలాచార్యమార్కు రాజకుమారుడుగానే కనిపిస్తారు ఆద్యంతమూ. సాటి నటుడి అంతస్తును గుర్తించి గౌరవించి ఆయన కింతవరకూ వున్న ఘన ప్రశస్తిని మరో పదిమైళ్ళు పొడిగించిన 'కళాజీవి' రామారావు అభినందనీయుడు. చాణుక్యుడు పాత్ర అంత రాణించడానికి కారణం 'కళాత్మక స్పర్ధ' లేని రామారావు హృదయం. ఆ తర్వాతనే నిలబడుతుంది అక్కినేని ప్రతిభ. నిరుపమానంగా ప్రేక్షకుల అంచనాలకు మించి రాణించారు. అక్కినేనిగా కాక చాణుక్యుడుగానే కవిపించారు. ఇందుకు ప్రధానమైన కారణం వస్తుతః ఆయన వ్యక్తిత్వం కూడా దాదాపు అలాటిదే కావడం. రెండో కారణం యీ పాత్రలో తను తెచ్చుకోగలపేరు ప్రఖ్యాతులు తనను మరో పదేళ్ళు నిలబెట్టాలన్న కాంక్షా కండూతీ కసీ రగలడం.

ఒక్కొక్క ఆర్టిస్టుకు ఒక్కొక్క కాలంలో మాత్రమే అదృష్ట వశాత్తు లభిస్తాయి యిలాటి పాత్రలు. లభించిన అదృష్టానికి స్వశక్తిని జతచేసుకున్నారాయన. ప్రతిజ్ఞ చేసే ఘట్టంలో పేరుమోసిన రంగస్థల చాణుక్యులకు ఎవరికీ తీసిపోనని నిరూపించుకున్నారు. రచయిత భాషా వైదుష్యానికి సమధికమైన వాగ్వైభవాన్నీ అంతకు మించిన 'భావ'స్పందననూ జతపరచడంలోనే జరిగిందీగమ్మత్తంతా. తన మేధాశక్తిని వినియోగించి తుచ్ఛుల్ని తునుమాడడంలో వేసిన ప్రతి ఎత్తులోనూ ప్రతి పైఎత్తులోనూ ఆయనకున్న చిన్నకళ్ళు ఆగ్రహంఆవరించిన ఆకాశంలా విజృంభించాయి. అద్భుతంగా నిర్వహించారు ఆద్యంతమూ, పాత్రకు అవసరమైన పర్సనాలిటీ కొంత లోపించినా.

రామారావు సంగతి మొదటే చెప్పాం 'రాజకుమారుడి' లాగే వున్నాడని. చంద్రగుప్తుడు అలెగ్జాండరు అంభీరుడు రాక్షసుడు మగధ తక్షశిల నామాల్ని మినహాయించి చూస్తే యీ చిత్రం చారిత్ర్యకంగా కాకుండా జానపదంగా మాత్రమే కనిపిస్తుంది. నందవంశాన్ని నిర్మూలించి, మౌర్య సామ్రాజ్యాన్ని సాపించి అలెగ్జాండర్ని అదరగొట్టిన చంద్రగుప్తుడి సామ్రాజ్యవైభవంగాని శత్రుసేనల క్రమశిక్షణాయుత పటాటోపంగాని మచ్చుకు కూడా కనిపించవు. అలెగ్జాండరుకు చెందిన 'మైటీ ఆర్మీ' అనబడే 'సర్వసైన్యం' దాదాపు యాభై అరవైమంది! నందరాజులకు మాంత్రికుడుగా కనిపించే రాక్షస మంత్రి తప్పితే, పెద్దగా సైనిక సన్నాహాలు లేవు! నవనందులు మదాంధులూ మత్తెక్కిన విషయలంపటులూ పొగరుబోతులూ అంతకుతగ్గ వీరులూ కారు! కేవలం ఆకతాయి వెర్రికుంకలు. అందునా అమాయకంగా 'మామ' (రావుగోపాలరావు) చెప్పిన దుర్బోధలకూ నేర్పిన వ్యసనాలకూ బానిసలు! ఇలాంటి కుర్రకుంకలు ఏ వెధవపని చేసినా 'పిచ్చివాళ్ళు ఒదిలేద్దాంపాపం' అని మనకే అనిపిస్తుందిగాని, అంతటి దేశభక్తి మీద లెక్చర్లు కొట్టిన మహామేధావి చాణుక్యుడికి అనిపించదు! తండ్రి (మహారాజు) కూడా దగ్గరలేని సమయంలో ఆకతాయి వెర్రికుంకలు చేసిన కుకార్యానికి కినిసి తత్సామ్రాజ్యాన్నే తుదముట్టించి తద్వంశాన్ని దగ్ధంచేసి మరొక సామ్రాట్టును

(తరువాయి 8 వ పేజీలో)

(4 వ పేజీ తరువాయి)

త్తేమిటంటే మెడ పొడుగూ ముఖం, కోల మాట పీల అని తిరస్కరించిన నిర్మాత, ఆమెకు నాలుగు ఛాన్సులు రాగానే తమా వెళ్ళి బుక్‌చేశాడు తన చిత్రంలోకి ప్రధాన కథానాయికగా. 'ఆ రోజున పనికి రాదన్నారుగా?' అని జర్నలిష్టు ప్రశ్నిస్తే 'ఛా! ఆపిల్లేనా యీపిల్ల?' అంటూ నిర్ఘాంతపోయాడు. పదేళ్ళ తర్వాత ఆ జర్నలిష్టు యీ ప్రముఖతార యింటికిపోగా 'గుర్తులేదు. ఎక్కడో చూశాను. ఏం చేస్తారు మీరు?' అంది! గుర్తులు కాస్త చెబితే ముఖం కాస్త చిట్లించుకుని 'అలాగా' అంది కారెక్కి వెళ్ళిపోతూ! తర్వాత సెట్స్‌లో తారసపడితే ముభావంగా ముఖం తిప్పుకునేది. ఆ జర్నలిస్టుకీ మీకూ పడదా అని పక్కనున్నవాళ్ళు అడిగితే 'వాడి రాతలు నాకు నచ్చవు' అంది ఒక రోజున!

(వచ్చే సంచికలో మరి యిద్దరి జీవితాలు చదవండి)



పెళ్ళి కాని ఆశలున్న పనిపిల్లకు యజమానురాలిమీద కంటె యజమానిమీదే భక్తి ఎక్కువగా వుండడం సహజం. ఆభక్తి పెళ్ళాం పుట్టింటికెళ్ళినప్పుడు రక్తిగా రాజిల్లక తప్పదు. పెళ్ళాం పసిగట్టిందా సంచీ సర్దుకుని సన్నాయి నొక్కులు నొక్కుతూ, చల్లగా చెక్కేపోక తప్పదు! 'చిలకమ్మ చెప్పింది'లో చూస్తారు ప్రేక్షకులు యీరసవద్ఘట్టాన్ని!

ఎడిటోరియల్

(2 వ పేజీ తరువాయి)

సాధించింది. కృతజ్ఞతగా జీవితాంతం ఆమెకు నెలకు 2 వేలు శాంక్షన్‌చేసింది ఆ సంస్థ. వాసన్‌కుతెలుసు, ఆమె పర్సనాలిటీ తన అఖండ వైభవానికి కారణమైందని. అదే పాత్రను ఆ తర్వాత భానుమతి చేసింది. జమున చేసింది. కాని ఏది ఆ అఖండ విజయం? యీ యిద్దరూ అందగత్తెలు కారనలేం. కాని ఆపాత్రకు యీ అందం సరిపోదని ఆ రోజుల్లో వసుంధరా వాసన్‌లు నిరూపించారు. కాదనలేని సత్యం. గుండెలమీద గుద్దే యదార్థం. కాగా ఒక పాత్రకు ఎవత్తయినా సరిపోతుందనుకోవడం మన నిర్మాతల అభిరుచి లోపానికి పెద్ద నిదర్శనం.

బాక్సాఫీసు ఊరువులు

అలాగే వాసన్ చంద్రలేఖ తీశారు. ఆ పాత్రకు టి. ఆర్. రాజకుమారిని వేశాడు. ప్రొడక్షన్‌కు ఖర్చుపెట్టిన లక్షలాది లక్షలన్నీ ఒకఎత్తు. చంద్రలేఖ సొగసులూ సౌష్టవాలూ ఒకఎత్తు అనిపించుకున్నాయి. తొడల బరువులూ వక్షోజాల బలం అడుగడుగునా (సర్కస్ కూడా వుంది గనుక) చూపవలసిన అవసరం వుంది గనుక తనముందు మరెందరు సుందరాంగులు నడయాడుతున్నా ఆమెనే ఎన్నిక చేశాడు వాసన్. ఆఎత్తుల మీదా బరువులమీదా వూరువులమీదా ఖర్చుపెట్టిన ప్రతి నయాపైసా ఒక్కొక్క లక్ష లాభంగా మారింది ఆతర్వాత. ఇప్పుడదే చిత్రాన్ని 'మనవాళ్ళు' మరొకరు తీస్తే ఆపాత్రకు ఏ 'వెంకమ్మ' అయినా సరిపోతుంది! ఫలితాలు కూడా అలాగే వుంటాయి మరి!

ఒక్కొక్క పాత్రకు ఒక్కొక్క నటి మాత్రమే రాణిస్తుంది. ఆ పాత్రకు ఒక రూపాన్ని యిస్తుంది. అలాగే నటులు కూడా. గుమ్మడి వెయ్యవలసిన పాత్రకు రావుగోపాలరావునీ గోపాలరావు మాత్రమే నిర్వహించవలసిన పాత్రకు నాగభూషణాన్నీ వేసెయ్యవచ్చు. కాని అలాగే వుంటాయి ఆపాత్రలు కృత్రిమంగా, కృతకంగా! చాణుక్యుడుగా నాగేశ్వరావు నటించేశాడు! కుచేలుడుగా రామారావును ఎన్నుకుంటే (ఎవరైనా) ఆశ్చర్యం దేనికి!

పాత్రలకు తగని నటీనటులు

మనతారల్లో ఆందగత్తెలు లేకపోలేదు. జమున ఆందగత్తె. కాంచన అందగత్తె. జయసుధ అందగత్తె. ప్రభ అందగత్తె. జయచిత్ర ఒకరకం అందగత్తె. జయప్రద మరో వెరైటీ అందగత్తె. ఒక్కొక్కరిలో ఒక్కొక్క అందముంది. కాంచనకు లంగావేసి ఓణీ వేస్తే బాగుంటుంది సన్నంగా నాజూగ్గా కువకువలు కులుకుతూ. పల్చటి చీరకట్టి బాడీతాళ్ళు కనిపించేలా అంతకంటె పల్చటి బ్లౌజొకటి తొడిగి జమున మీద రేప్‌సీను చొప్పిస్తే ఆ సీను మరో రెండు నిమిషాలు లాగిస్తే రాణిస్తుందామె. అపర్ణకు హాఫ్ నిక్కర్లూ జయసుధకు టైట్‌బ్లౌజులూ అందాన్ని తెస్తాయి.

కాగా పాత్రకు ఒక నటికాదు కావలసింది. నటిలో ఆపాత్ర వుండాలి. అప్పుడే నటీ పాత్రా రెండూ జతపడతాయి. కథకు కిక్ యిస్తాయి. సతీసావిత్రికి జమున నప్పదు. ఆ సాత్వికత పలకదు. ఆమె సత్యభామకే పనికొస్తుంది. వాణిశ్రీనికూడా వెయ్యొచ్చు సత్యభామగా. కాని జమున గుర్తుకొచ్చిందా యీ భామ గోవిందా!!

ఎప్పుడు మారతారో మనవాళ్ళు! ఎప్పుడాలోచిస్తారో కథకు తగ్గ పాత్రల్ని గురించీ పాత్రలకు తగ్గ నటీనటుల్ని గురించీ!

అంతవరకూ యింతే మన సినిమాలు! కాంచన ఒంటికి భానుమతిముఖం అతికించినట్టుగానే వుంటాయి!



యౌవనం ఒక్కటే యింత సంతోషం యివ్వను ఆడపిల్లకి. కోరుకునే కసరత్తు కాస్తదగ్గర్లో పడ్డప్పుడే విజృంభిస్తుంది యిలా 'పురి' విప్పుకుని. ఆకసరత్తు దగ్గర పడ్డప్పుడు యీ 'పురి' కాస్త సిగ్గుతో తలదించుకుంటూ ఆ 'పురి'ని తట్టిలేపుతుంది తర్వాత తంటాలు నావికావు నీవన్నట్టుగా. ఏపుగా ఎదిగిన యీదీపకు మాలిష్ చెయ్యగలవాడెవడో 'కన్నవారిల్లు'లో తెలుస్తుంది!

వార్తలు వ్యాఖ్యలు

'దేవదాసు లేటుగా పుట్టాడు'

దాసరి నారాయణరావు దర్శకత్వంలో దేవీ ఆర్ట్సువారి 'దేవదాసు మళ్ళీ పుట్టాడు' ప్రారంభమైంది యీ మధ్య. ముహూర్తం ఒక ఉదయం 7-30 గంటలకి. టెలిఫోన్‌లో ఆహ్వానించిన వ్యక్తి 'దేవీ ఆర్ట్సువారి' అని చెబితే డి. వి. ఎస్. అని వినిపించింది పత్రికలవారికి! తర్వాత అనుమానం వచ్చి డి. వి. ఎస్. కి ఫోన్‌చేసి అడిగితే మా ప్రారంభం అన్నదేదీలేదు అన్నారు. మరి ఎవరిదో అనుకుని వూరుకున్నారు కొందరు. దేవదాసు మళ్ళీ పుట్టాడులో హీరో అక్కినేని. ఆయన హైదరాబాద్ నుంచి లేటుగా అట్టెండ్‌అయారు ప్రారంభోత్సవానికి. కాగా 'దేవదాసు లేటుగా పుట్టాడు' అన్నారు పోయివచ్చినవాళ్ళు కొందరు! యీసారి దేవదాసు కనీసం చంద్రముఖినైనా సుఖపెడతాడని ఆశిద్దాం!

శ్రీ రామారావు ప్రివ్యూకు మద్రాసు ముఖ్యమంత్రి

మద్రాసులోని సత్యం థియేటర్లో యిచ్చారు శ్రీరామారావు తన చాణుక్య చంద్రగుప్త ప్రివ్యూ. ఆయన ఏది చేసినా అంతస్తుకు తగ్గ స్థాయిలో చేస్తారు. వచ్చిన వారందరికి ఉదయం 8 గంటల నుంచి 9 గంటలవరకూ ఉపాహారపానీయాలూ, 9 గంటలకు షో ప్రారంభం, అన్నీ సవ్యంగా హాయిగా గడిచాయి. దాదాపు పరిశ్రమ అంతా తరలి వచ్చింది. ఒకర్ని ఒకరు పలకరించుకుంటూ హాపీగా టిఫిన్లు తింటుంటే మోదుకూరిజాన్సన్ అన్నారు "ఇలా అరేంజి చెయ్యాలి ప్రివ్యూలంటే. మొత్తం పరిశ్రమలోని అన్ని శాఖలకు చెందినవాళ్లూ యిలా ఒక్కసారి ఒక్కచోట కలుసుకుంటుంటే ఎంత బాగుంటుంది? ఎంత ఆనందంగా వుంటుంది!" అని. అక్షరాలా నిజం ఆ మాట. పైకి ప్రతి ఒక్కరూ అనకపోయినా అందరూ అంత ఆనందంగా గడిపారు ఆ గంటసేపూ. స్వయంగా రిసెప్షన్‌లో నించోవడం ఆహూతుల్ని సాదరంగా పలకరించడం శ్రీ రామారావుకు అలవాటు. ఈ పెద్దరికాన్ని కొంతమంది కనీసం నటించలేరుకూడా! ప్రివ్యూకు నాగేశ్వరరావు కూడా అట్టెండ్ అయారు. తమిళనాడు ముఖ్యమంత్రి నిరాడంబరంగా చక్కావచ్చారు చిత్రానికి. ఇద్దరు ముగ్గురు పోలీసు అధికార్లు దారి చూపుతుంటే తప్ప ఆయన రాకను గమనించలేదు జనం! ఫిలిం పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని నిరూపించుకున్నారాయన!

హైట్‌కు తగ్గ మనసున్న మనిషి

కౌముదీ అధినేత శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారు మరోచిత్రాన్ని మొదలుపెట్టి షూటింగు చక చకా సాగిస్తున్నారు. ఈ సారి ఆయనకు దొరికిన కథ చాలా బాగుంది. దర్శకుడు పి. సి. రెడ్డి. 'ఊరికి ఉపకారి' కంటె విజయాన్ని సాధిస్తుంధి, నేను గ్యారంటీ అన్నారు రచయిత రాజశ్రీ శ్రీ రెడ్డిని గురించి వచ్చిన ఒక సుహృద్భావ ప్రసంగంలో. శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఎంత హైట్‌వుంటారో అంతటి మనసూ మమతావున్న మనిషి. ఆయన వరసగా రెండుమూడు హిట్ చిత్రాలు తీసిపారేస్తే ఎంతో మంది మరింత హాయిగా బ్రతుకుతారు ఆ సంస్థలో. ఇదినిజం.

వెరీ స్పోర్టివ్ పీపుల్: అందుకే రాల్తుంది స్వారస్యం

పద్మాలయలో యీమధ్య ఒకపాటకు రిహార్సల్ జరుగుతోంది. సాహిత్యం వింటుంటే కడుపుబ్బ నవ్వొచ్చింది. దానికి ట్యూన్ జతపడ్డతర్వాత అక్కడున్న వాళ్ళందరూ పొట్టలు చేత్తో పట్టుకున్నారు నవ్వలేక. రాజుబాబు ఒక పల్లెటూరి అమాయకుడు. కారణాంతరాలుగా పట్నవాసం వస్తాడు. ఓ పెద్ద మనిషి నమ్మించి మోసంచేసి పర్సు కొట్టేసి పారిపోతాడు. రాజుబాబు తరుముకుంటూ పోతాడు. ఆ ఛీట్ తిన్నగా ఓ క్లబ్బులోకి దూరేస్తాడు. రాజుబాబు కూడా క్లబ్బులోకి తలుపు తెరుచుకుని ఛర్రున దూరేసి కాలుజారి పడిపోతాడు. క్లబ్‌లో బ్రహ్మాండంగా సాగిపోతోంది డాన్స్. ఓపిల్ల ఝుమ ఝుమలాడిపోతోంది అర్ధ నగ్నంగా వున్న ఒళ్ళంతా కుదిపేస్తూ. మసక చీకటిగా వుంది లోపలంతా చిన్నచిన్న కాంతి విహీనమైన దీపాలతో. తాగే వాళ్ళు తాగుతున్నారు. తూలేవాళ్ళు తూల్తున్నారు, డాన్స్‌కి రిధిమ్ యిస్తూ. మరికొందరు తూగుతున్నారు. రాజుబాబు జారిపడడం రిధిమ్‌లో మిక్స్ అయింది. ఆహా అన్నారు జనం రాజుబాబు డాన్సు చేస్తున్నాడనుకుని జారిపడడం చూసి. ఎయిర్ కండిషన్డ్ గనుక లోపల చలిగా వుంది. బయట ఎండ మండిపోతోంది. బయట మిట్ట మధ్యాహ్నం. లోపల చిమ్మ చీకటీ, చిన్న చిన్న దీపాలూ, పైగా చలి! రాజుబాబు బయట ఎండలోంచి చలిలోకి వచ్చి పడ్డాడు గనుక ఒణుకుతున్నాడు. అది అప్పుడు సాగుతున్న డాన్స రిధిమ్‌కు సరిగ్గా సరిపోయింది. "నవ్వొస్తోందోర్నాయనో" అని ఎత్తుకున్నాడు పె బయట రగొట్టేస్తున్న ఎండ. లోపల కొరికేస్తున్న చలి. బయట సూర్యుడు. లోపల లైట్లు! సూటేసుకున్న పెద్ద మనుషుల అవినీతి చర్యలు. బక్క చిక్కిన బడుగువాడిలో బ్రతికున్న నీతి!....పాట బ్రహ్మాండగా వచ్చింది. ట్యూన్ గొప్పగా పాపులర్ అవుతుంది. రాఘవులు (మ్యూజిక్) అభినందనీయుడు. కృష్ణ కొసరాజు శ్రీశ్రీ రాజశ్రీ ఆదిశేషగిరిరావు కాగడాశర్మ మోదుకూరి జాన్సన్ ఎందరో వున్నారక్కడ. ఈ శబ్దం ఆశబ్దంకంటె బాగుందనీ, ఆబాణీ కంటె యీబాణీ యిలావుంటే బాగుంటుందనీ చక్కటి చర్చలు. కడుపుబ్బ నవ్వులు! ఏ ఆఫీసులోనూ చూడం యిలాటి స్పోర్టివ్ డిస్కషన్స్. అదే కృష్ణలోనూ అతడి సోదరుల్లోనూ వున్న ప్రత్యేకత. కొన్ని ఆఫీసుల్లో చూస్తూ వుంటాం వింటూ వుంటాం "అయ్యగారు కథమీద కూర్చున్నా"రనీ—"మ్యూజిక్‌లో వున్నా"రనీ! ఎవరూ రాకూడదు! వినకూడదు!!

ఆ తర్వాత ఒకనాడు మోదుకూరి జాన్సన్ అన్నారు కాగడాశర్మతో—"వెరీ స్పోర్టివ్ పీపుల్. నలుగురూ చేరి సరదాగా అలా పీకి పాకం పెడితేనేగదా రాల్తుంది సారస్యం" అని. ఆ పాట తల్చుకుని మరోసారి నవ్వుకున్నాం కమ్మగా!

ఇదెక్కడి న్యాయం బాగానే వుందట

చాణుక్య చంద్రగుప్తకు ముందు విడుదలైన చిత్రాలలో పదిమందీ మెచ్చుకున్న చిత్రం 'ఇదెక్కడి న్యాయం'. కాగడా సమీక్ష కూడా గత సంచికలో చదివే వుంటారు పాఠకులు. కాగడా తన సదభిప్రాయాన్ని చక్కగా వెల్లడించింది. రాగా పోగా ఆ చిత్రం విడుదలైన తొలివారం 'చిత్రం బాగుందిగాని కలక్షన్స్ లేవు' అన్నారు పలువురు. ఇది నిజమైతే విచారకరమే. అందుకే 'పత్రికల వారి శాపం కాదు. నిర్మాత జాతకం' అని ఒక కామెంట్ చేసింది గత కాగడా. ఆ కామెంట్ చదివి నిర్మాత ప్రసాద్ కాగడాకు ఫోన్‌చేసి మొదటివారం కలక్షన్స్ 24 ప్రింట్లకూ 'ఏడు లక్షల ముప్పయ్ వేలు వచ్చిందనీ, చిత్రం జనాదరణతో నడుస్తోందనీ వివరించారు. కావలసింది అదే గదా. ఇక విచారించకూడదు మనం!

నటి ప్రభ అద్వితీయంగా అనితర సాధ్యంగా నటించిన చిత్రమిది. చిత్రం బాగా నడుస్తోందంటే అందులో నటించిన ఆర్టిస్టుకంటె గర్వపడేవాళ్ళుండరు. శుభాకాంక్షలు.

ఎండు డొక్కలకున్న విలువ గంగా బొండాలకు లేదు!

ఉన్నట్టుండి జయంతి వెనకబడిపోయింది. పేకేటి ఓ వెలుగు వెలుగుతున్నాడు రాజకీయ దురంధరుల మధ్య. సెంటర్లో జనతా కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చివుంటే ఇటు మద్రాసుకీ అటు హైదరాబాద్‌కీ మధ్యనే కాకుండా, మద్రాసుకూ ఢిల్లీకీ మధ్యనే వుండేవాడు సర్వదా గగనంలో విహంగంలా! ఆ ఛాన్సు కాస్త పోయింది. సంజయ్ జారుకుల్లో పడ్డాడు. ఇప్పుడు పేకేటి 'నేనే జనతా జనతాయే నేను' అన్నా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు! రాజకీయాలకంటె రాజకీయ వాదులకంటె గొప్పవాడు పేకేటి. ఎటైనా చేరగలడు. ఎవర్నయినా మెప్పించగలడు. నిజానికి అతడికి ఓ పార్టీ అంటూ ఏదీ లేదు. పదవుల్లో వున్న వాళ్ళకి అతడి అవసరం వుంటుంది. అతడికి పదవుల్లో వున్నవాళ్ళ ప్రాపకం వుంటుంది. మొన్న రాష్ట్రపతి సంజీవరెడ్డి వస్తే హడావిడి అంతా పేకేటిదే. చక్కటి ఫోటోలు తీశాడు పత్రికలవాళ్ళని తలదన్ని. కాగడాను 'రిప్రెజెంట్' చేశాడు ఆ హడావిడిలో! ఎంత చక్కగా స్వాగతం యిచ్చాడో అంత సన్నిహితంగానూ సెండాఫ్ యిచ్చాడు. చొరవా కలుపుగోలుతనమూ డాషింగ్ నేచరూ అన్నీ కలిస్తే పేకేటి అయాడు. జయంతి వెనకబడ్డానికి కారణాలు కనిపించడంలేదు. తెలుగు నిర్మాతలు ఒకొక్క సీజన్లో ఎండు డొక్కలకిచ్చే విలువ గంగా బొండాలకు యివ్వరు. పిటపిటలు కులికే పరువాల రంభల్ని గాలికి ఒదిలేసి నులక మంచాల కోసమూ ములక్కాడల కోసమూ పరుగుపెడతారు. అవి సులువుగా ఓకే అంటాయేమో ఖర్మ! అదేమంటే తొడపల్చన పలువిధాల సుఖాదాయకం అనకపోరు!!

చెప్పలేం ప్రజల అభిరుచిని గురించి!

చాణుక్య చంద్రగుప్త అఖండవిజయాన్ని సాధిస్తుందని పలువురి నమ్మకం. ఆంధ్రదేశంలో ఎడ్వాన్స్ బుకింగ్ బ్రహ్మాండంగా జరిగిపోయింది. రెండు వారాలపాటు థియేటర్లు కిట కిటలాడడం ఖాయం. ఇద్దరు హీరోలు నటించిన చిత్రం చాలా కాలానికి వచ్చింది. పైగా శివాజీ వున్నాడు. అక్కినేని అద్భుతంగా చేశాడు అన్నాడు ఒక మిత్రుడు. తనదీ అదే అభిప్రాయమైనా ఒకనవ్వు నవ్వాడు కాగడాశర్మ! విస్తుబోయాడా పెద్దమనిషి యీ నవ్వుకు. "ఏదీ ముందుగా ఎక్స్పెక్ట్ చెయ్యకూడదు. సీతా కల్యాణంచూసి మన్మథలీలలే బాగుందన్నారు మనవాళ్ళు. శోభన్‌బాబు కురుక్షేత్రంలో ఆశ్చర్యకరంగా రాణిస్తే ఛీ ఛీ యితడా కృష్ణుడన్నారు మనవాళ్ళు! ఇప్పుడు అక్కినేని అత్యద్భుతంగా చేశాడని మనం మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్న చాణుక్యుణ్ణికాదని, వాళ్ళ రామారావుకే ఓట్లు పారేసినా పారెయ్యగలరు. అందుకే రిజల్టు ఒచ్చేంతవరకూ నోరు మూసుకోవడం సర్వదాశ్రేయస్కరం" అన్నాడు శర్మ! అవునని లెంపలు వేసుకున్నాడు ఆ మిత్రుడు మంచివాడు గనుక!

సమీక్ష

(7 వ పేజీ తరువాయి)

పట్టుకొస్తాననడం కాస్త విపరీతంగానే కనిపిస్తుంది ఆలోచిస్తే! పది కత్తిదెబ్బలు పరస్పరం విసురుకుంటే రెండుసార్లు తూలి పడిపోతాడు వీరాధివీరుడూ రణరంగధీరుడూ అయిన అలెగ్జాండరు చంద్రగుప్తుడిముందు! వీరాధివీరుడూ శతృజన సహృదయుడూ గనుకనే అలెగ్జాండరు చంద్రగుప్తుడి ధైర్యస్థయిర్యసాహసాలకు అచ్చెరువు చెంది అప్యాయంగా 'తిరోగమనం' పాటించాడని చెప్పివుంటే, చూపివుంటే ములిగిపోయింది ఏముంటుంది గనుక? కొన్ని కాల్పనికనాటకాల్లోనూ కథల్లోనూ తప్పితే అలెగ్జాండరూ చంద్రగుప్తుడూ కలుసుకున్న ఘట్టాలు చరిత్రలోలేవు. అలెగ్జాండరు పురుషోత్తముడి మీదకు విజృంభించిన నాటికే చంద్రగుప్తుడు మౌర్యసామ్రాట్టు. పురుషోత్తముడికే యింత శౌర్యమూ అభిజాత్యమూ వుంటే మగధసామ్రాట్టుకెంత బలమున్నదో, ఆ తర్వాత మరికొందరు మరికొందరికెంతెంత బలదర్పాలున్నవో అన్న ఆలోచన కలిగింది ఆలెగ్జాండరుకు. రాజలాంఛనంగా, ఓటమి చెందిన పురుషోత్తముణ్ణి గౌరవించి మరిముందుకు పోకుండా వెనక్కు వెళ్ళాడు. కాగా అలెగ్జాండరూ చంద్రగుప్తుడూ కలుసుకోవలసిన ప్రశ్న లేదు కథారచయితల ధీ శక్తితప్పితే!

అడవిరాముడు హిట్టయింది గనుక యిందులో కూడా నాలుగు ఏనుగులు కనిపిస్తాయి ప్రేక్షకుల చప్పట్లకోసం. పోతే, దృశ్యం ప్రధానమైనవి సినిమాలు. శ్రవ్యం ప్రధానంగా భాసించేది నాటకం. చాణుక్య చంద్రగుప్త ప్రఖ్యాత సినిమా నటీనటులు నటించిన గొప్ప వెండితెరనాటకం అంటే యిబ్బంది పడకూడదెవరూ. ఓ బొబ్బిలి యుద్ధం నాటకం చూస్తున్నట్టుగా వుంది ఒక్కచాణుక్యుడు తప్పితే! తెరలో, తనలో, స్వగతం, అన్నట్టుగా నడుస్తాయి కొన్ని సన్నివేశాలు. కాని యీ లోపాలు కథకు ఏ రసాభాసూ తేవు.

చాణుక్యునికి శిష్యునిగా చేరిన రాంబాబు అనే కామెడియన్ అద్యతన భావిలో సాధించుకోగల భవిషత్తును నిరూపించుకున్నాడు. మాంత్రికుడుగా కనిపించడం మినహాయిస్తే సత్యనారాయణ రాక్షస మంత్రిగా చక్కగా నిర్వహించారు పాత్రను. 'ఓడిపోయిన' ఘట్టంలో ఆయన చిరస్మరణీయుడు. స్థానం నరసింహారావునూ జి. వరలక్ష్మినీ చూడవలసిన చూసినకళ్ళతో మురగా ఎస్. వరలక్ష్మిని అభినందించలేం. అనగా అనగా ఒక 'రాజకుమారుడి' తల్లిమాత్రమే. అలెగ్జాండరుగా శివాజీనటనా అందుకు చెందిన కళావాచస్పతి భాషా చక్కగా జతపడ్డాయి. అలెగ్జాండరు పంజాబులో చూసి మెచ్చుకున్న 'భరతనాట్యం' మనకూ బాగుంటుంది వీనులవిందుగా! విషకన్యగా (ఆశ) జయప్రద బాగుంది. బాగాచేసింది. మంజుల అంతగా కనిపించదు 'పాత్ర' చిన్నదైపోయింది గనుక! ఏమైనా రామారావుగారు బ్రహ్మాండమైన సమరగాథల్ని సులభంగా తీసిపారెయ్యగలరు అని మరోసారి నిరూపించుకున్నారు! దేశం, సంఘం, విప్లవం అన్న శబ్దాలు ఆకాలంలో లేవన్నది శ్రీ రామారావుగారు గ్రహించాలి—దయచేసి!!



దేవదాసు తర్వాత తిరిగి యిన్నాళ్ళకు పద్మాలయ వారి 'పట్నవాసం' చిత్రాన్ని శ్రీఫిలిమ్స్ వారు తీసుకున్నారు. ప్రారంభోత్సవం జరిపిన నవయుగా అధినేత శ్రీ శ్రీనివాసరావుగార్నీ శ్రీ ఫిలిమ్స్ అధినేత శ్రీ రామకృష్ణరావుగార్నీ దర్శకులు శ్రీ పి. పి. రెడ్డినీ నిర్మాత శ్రీ హనుమంతరావునూ చూడప్పు యీచిత్రంలో. నిర్మాతలకూ పి. సి. రెడ్డికీ డిస్ట్రిబ్యూటర్లకూ కూడా సంతృప్తికరంగా తయారౌతోంది చిత్రం. రానున్న అతికొద్ది 'హిట్స్'లో యినొకటి!



నటనఅన్నది ఒకవృత్తి అయినప్పుడు వచ్చేప్రతిపాత్రా సంతృప్తినివ్వదు నటుడికి. ఇది నాకూ నాస్థాయికీ తగినపాత్ర అనుకున్నప్పుడే నటుడికి ఒక ఏకాగ్రత ఏర్పడుతుంది ఆపాత్రమీద. అల్లూరిసీతారామరాజు తర్వాత అంతగొప్పగా రోమన్‌రాజప్రతినిధిగా వాచస్పతిశ్రీ జగ్గయ్య 'కరుణామయుడు' చిత్రంలో. క్రీస్తును క్రూసిఫికేషన్‌శిక్ష విధిస్తున్న ఘట్టంలో జగయ్య జనానికి కలకాలం గుర్తుండిపోతారు!

సమీక్ష

(10 వ పేజీ తరువాయి)

తనను మరపించగలిగింది మరేదోకూడా కావాలి. అది ఏదోలోపించింది యీ చిత్రంలో!

కాగా యిదికూడా ఒక రకం'ఫార్ములా'కు గురైపోయింది. ఇది చదివాక ఏంచేస్తే యీ చిత్రంబాగుండేదో బాగా ప్రజల మన్నన పొందేదో ఆమెకే ఎక్స్పీరియన్స్ వస్తుంది. హీరోగా కృష్ణ, పంచాయితీ పెద్దగా అల్లురామలింగయ్య (కొంచెం ఓవర్ తగ్గించుకోవాలి) మరో 'స్వార్థపరుడు'గా నాగభూషణం పెద్దింటి పిల్లకామానికి (అదే ప్రేమ అంది ఆతర్వాత దర్శకురాలు) గురైన చంద్రమోహన్, ఆ పెద్దింటిపిల్లగా విజయలలిత అందరూ తమ తమ పాత్రల్లో కడుచక్కగా రాణించారు. పోతే రమాప్రభ అమాయకురాలు. ఒళ్ళొచ్చింది. వయసొచ్చింది. అదెందుకో తెలియని పసిపిల్ల. ఎవడో కడుపుచేసేస్తాడు సమయంచూసుకుని. చేయించుకునేప్పుడైనా తెలియదా ఆమెకు? చేసిన తర్వాతనైనా చూడలేదా ఆ మనిషిని! అదే వింత!

"ఈ నేలకు తెలుసు" పాట బాగుంది. మాటలు (అప్పలాచార్య) ఫస్టుహాఫ్‌లో (కామెడీ మేరకు) బాగున్నాయి. మొత్తం మీద ఏలోపాలోపాలున్నా 'విజయనిర్మల' ప్రతిభ కనిపిస్తుంది యీ చిత్రంలోకూడా-నవరసాలు పలక్కపోయినా.

అడ్రసు మార్పు

కాగడాశర్మ (కె. కామేశ్వరశర్మ) పర్సనల్ అడ్రస్ 13, శివాజీ స్ట్రీట్ నుంచి నెం 11, లూప్ స్ట్రీట్ వెస్టు సి. ఐ. టి. నగర్, మద్రాసు - 35 కు మార్చబడింది. ఫోన్ నెంబరు అదే. పాఠకులూ అభిమానులూ మిత్రులూ గమనించగలరు.

దర్శకత్వంలో తన స్థాయిని నిలుపుకుంది విజయనిర్మల: రాగాపోగా కథనం హీరోయిజం వైపుకే నడిచింది తప్పితే వాస్తవిక దృక్పథాన్ని కోల్పోయింది: ఆదుర్తి చిత్ర 'పంచాయితీ' సమీక్ష

విజయనిర్మల దర్శకత్వం వహించే చిత్రాల్లో 'ఫార్ములా' వుండదు. రెండు పెక్సీ డాన్సులూ రెండు వల్గర్ పాటలూ ఏదో కొత్తకథా పెద్దపెద్ద సెట్సూ వీటి జోలికిపోదు. తనకు నచ్చిన కథను తన బాణీలో చెబుతుంది. అందుకు ఉదాహరణలు యింతవరకూ ఆమెతీసిన చిత్రాలే. ఎంతబాగా నడిచిందన్నది ప్రశ్నకాదు. 'దేవుడే గెలిచాడు' ఆమె విజ్ఞాన దృక్పథానికి ఒక ప్రతీక. మనిషిపోయినా ఆత్మ ఒకటి వుంటుందన్నది నిరూపించింది. యీ నిరూపణను యిటీవల రష్యన్ సైంటిస్టులు కూడా ఆమోదించారు కొన్ని వందల సంవత్సరాల క్రితం చనిపోయిన చారిత్రక పురుషుల ఆత్మలను టెలివిజన్ వంటి కన్‌ప్యూటర్స్‌లోకి తేబోతున్నామంటూ. అదీ విజయనిర్మల. రష్యన్ సైంటిస్టులకు మూడునెలలుముందు సినిమా తీసింది. అయితే ఆమెచెప్పిన 'ఆత్మ' జ్ఞానం హిందూ ఫిలాసఫర్స్ ఏనాడో అంగీకరించిన సత్యం।

ఇప్పుడు విడుదలవుతున్న యీ 'పంచాయితీ' సంగతి—

పంచాయితీ బాగుండలేదని ఎవరూ అనలేరు. బాగుందని కూడా గట్టిగా చెప్పలేరు. 'పంచాయితీ' లో పోలిటిక్స్ వుంటాయి. మోసాలు వుంటాయి. దగాలూ వంచనలూ ప్రజావిద్రోహాలు ఎన్నో వుంటాయి. వాటినిగురించి అంతగా విజయనిర్మలకు తెలుసని యీ చిత్రం చూస్తే మనం అనుకోలేము. ఒకే ఒక్క హీరో పంచాయితీ ఏరియాలోచేరి, వాళ్ళమోసాల్ని బయటపెట్టి వారిదుర్మార్గాల్ని ఎదిరించి బయటపడ్డం 'నేటివిటీ' కాదు. ఇలాటి కథలో ఏ ఒక్కడూ ఎంతవాడైనా ఏమీ సాధించలేడు. దుర్మార్గాలకు బలైపోతాడు, అన్యాయాలతు ఆక్రోశిస్తాడు తప్పితే .చివరికేదీవుండదు. దుర్మార్గం జయిస్తుంది. అన్యాయం విక్రమిస్తుంది. యీ చిత్రంలోని హీరోకి 'మనుషులుమారాలి' చిత్రంలోని హీరోకి పట్టిన గతేపట్టాలి సహజంగా. అన్నిటా అన్ని ఫైట్స్‌లోనూ అతడే గెలవడం పంచాయితీల్లో సాధ్యంకాదు. హీరోను హీరోగా వుంచాలనుకుని విజయనిర్మల కాస్త 'స్టంట్' లెవెల్లోకి పోయింది. అక్కడే దెబ్బతింది కథనం కాస్త. ఇలాటి కథల్లో ఆశయాలకు పోయిన హీరోలకూ హీరోయిన్లకూ ట్రాజడీతప్పఏదీమిగలదు. మిగలకూడదు. అప్పుడే అది పంచాయితీ. యీ 'పంచాయితీ' ఒకే ఒక్క కుర్రాడి దగ్గర ఓడిపోయింది. ఒకే ఒక్కపిల్ల ఊరును కాపాడింది సర్వనాశనంకాకుండా. ఇది సహజంకాదు. నేటివిటీ కూడాకాదు. గ్రద్దల్లా రాబందుల్లా చెలరేగే రక్తపింజరులను ఏ ఒక్కరూ అదుపులో పెట్టలేరు. "త్యాగ" ధనులు కాగలరేమో తప్ప! అయితే సడన్‌గా చివర్ని ట్రాజడీ చెయ్యాలన్నది కాదు చెప్పేది. ఏదిచేసినా అది మొదట్నుంచీ రూపు దిద్దుకుంటూ సాగాలి!



'కరుణామయుడు' చిత్రాన్ని లోగడ ఒక నిర్మాత క్రిష్టియన్ కమ్యూనికేషన్స్ సెంటర్ వారి తోడ్పాటుతో ప్రారంభించి కొంత జరిగిన తర్వాత వారి డబ్బుకి పంగనామాలు పెట్టారు. ఆ తర్వాత క్రీస్తు (విజయ చంద్రు) సొంతంగా పూర్తిచేసుకుంటున్నాడా చిత్రాన్ని. అయినంతవరకూ చిత్రాన్ని చూసిన పాత్రికేయులు సానందంగా కౌగలించుకున్నారు క్రీస్తును. ముఖంలో వాచకంలో సౌజన్యంలో మున్మూర్తులా సరిపోయారు!

విజయనిర్మల చెప్పిన కథ తీరు బాగుంది. పల్లెటూళ్ళూ చెరువులూ, ఎడ్లబండిపోయేదార్లూ, పాలేర్ని యజమాని కూతురు కామించడం, పాలుపట్టుకొచ్చిన పిల్లతో పెళ్ళాంలేని మగాళ్ళ శృంగారం, యిలాటివి ఎన్నెన్నో బాగున్నాయి. వాస్తవాల్ని గుర్తుకు తెస్తాయి. యీ వాస్తవాల్లో సహజత్వంలో మనం మరచిపోలేని పాత్ర విజయలలితది. కాలేజీలో చదువుకుంటోంది. ప్రేమించడానికీ కామించడానికీ స్టూడెంట్సు తప్పకుండా వుంటారు. కాని బండితోలే పాలేరుకున్న యౌవనం బలం విగ్రహం వాళ్ళలోవుండి వుండకపోవచ్చు! అతణ్ణి ఆక్రమించుకుందుకే ప్రయత్నించింది. చివరికి అతడే కావాలంది తనలో వుడుకుతున్న 'లావాగ్ని' అటువంటిది గనుక. ఎందరు స్టూడెంట్లకి అర్థమౌతుం దీపడుచుపిల్ల కసికి చెందిన కథ!

ఇవన్నీ బాగున్నాయి. సహజంగా వున్నాయి. "కృష్ణా గుంటూరుజిల్లాలవాళ్ళకి కొత్తకాదీవ్యవహారాలు." అందరుపిల్లలకూ చెందుతాయన్న వాదులేదు. రాగా పోగా యీ చిత్రం విజయాన్ని అంతగా సాధించలేకపోతే అందుకు ప్రధానకారణాలు రెండే రెండు. కథానాయకి విజయనిర్మల 'గ్లామర్ గరల్' గా కనిపించదెక్కడా. రెండో పాత్ర రమాప్రభది. ఆమెకు ఒళ్ళొచ్చింది. అన్నీవచ్చాయిగాని 'మెదడు' రాలేదు! ఏముంటుందింకయువప్రేక్షకులుచూడ్డానికి? కేవలం కథకోసం దర్శకత్వంలోని ప్రతిభ చూడ్డంకోసం థియేటర్లకుపోరు ప్రేక్షకులు. ఇది కాస్త అర్థం చేసుకోవాలి విజయనిర్మల భవిష్యత్తులో.

పగలల్లా ఏదో ఒక రకమైన పీడా, శ్రమాపడ్డ ప్రేక్షకుడు సాయంత్రం సినిమాకి మళ్ళీ అదేవూరూ అదేమనుషులూ అవే బాధలూ చూడ్డానికిపోడు. అతగాడికి ఏదో కావాలి. సహజత్వం ఒద్దనడు. నేటివిటీ కాదనడు. అవీకావాలి. అంతకుమించింది.

(తరువాయి 9 వ పేజీలో)

సభలు సమావేశాలు

(15 వ పేజీ తరువాయి)

పొందినదే. ఈ యిద్దర్నీ ఎవడూ కదపలేడెంతవాడైనా, ఎన్ని స్టేట్‌మెంట్లు యిచ్చినా అంటూ నసిగాడు. ప్రభాకరరెడ్డికేముంది పలుకుబడి మంత్రుల్లో ఒక్క పురుషోత్తమరెడ్డిగారి దగ్గిర తప్ప అన్నాడు జమున పలుకుపడిని ప్రశంసిస్తూ. ఏదిఏమైనా యీ స్టేట్‌మెంటులూ రిటార్డులూ మంత్రులు శ్రద్ధగా ఫాలో అయారు, అవుతున్నారు, తత్ఫలితంగా జమున వాణిశ్రీలు మంత్రుల స్థాయిలో హీరోలై కూర్చున్నారు అన్నాడు ముక్తాయింపుగా. "ఈ యిద్దర్ని గురించీ నువ్వాట్టే రాయకు. వాళ్ళనేమీ అనకు. ఎందుకైనా మంచిది" అంటూ కాగడాశర్మకు ఒక ఉచిత సలహా కూడా యిచ్చాడు! కనుక యింతకుమించి మరేదీ రాయకూడదు!!

* * *

అమృత్‌నహతానిర్మించిన, సంజయ్‌గాంధీ శుక్లాలచేత మారుతీ ఫాక్టరీలో తగులబెట్టబడ్డ, 'కిసా కుర్సీ కా' హిందీ చిత్రం అతిత్వరలో పద్మాలయానుంచి బైటపడబోతోంది. పద్మాలయా హనుమంతరావు పీడెడ్‌కు చెందిన బాబ్జీ యీ చిత్రాన్ని తమిళనాడులోనూ కేరళలోనూ విడుదల చేస్తారు. తక్కిన ఏరియాలన్నిటా అప్పుడే బిజినెస్ అయిపోయిందట. తగులబెట్టబడ్డ చిత్రానికి చెందిన కేసు ఒక వైపున సాగుతుండగా ఆ నిర్మాత అమృత్‌నహతా అదే చిత్రాన్ని తిరిగి తీస్తున్నారిప్పుడు హిందీలో. ఆ తీస్తున్న చిత్రాన్ని వీళ్ళు రిలీజ్ చెయ్యబోతున్నది. అంతే తప్ప తగులబడిపోయిన చిత్రం ఎలా వస్తుంది తిరిగి!

సమాచార కార్యాలయంనుంచి కాళ్ళొచ్చి మారుతీ ఫ్యాక్టరీకి నడిచిపోయిన తగులబడ్డ డబ్బాలకు చెందిన కాస్త కథ ముందుగా ఒక ట్రైలర్‌గా రిలీజ్ చేస్తారట. అసలుచిత్రం ఎలావున్నా యీ ట్రైలర్ తప్పకుండా బాగుంటుంది. అసలు చిత్రానికి సరైన పసందైన కిక్ యిస్తుంది. మొత్తంమీద యీ రిలీజ్‌తో హనుమంతరావుకు అటు సంజయ్ శుక్లాలకూ అమృత్ నహతాకూ వచ్చినంత పేరొస్తుందన్నది ఖాయం! అప్పుడప్పుడు లాభాలన్నవి 'సెన్సేషన్'లోంచికూడా రాల్తాయి!

ఎడిటర్సు మెయిల్

(6 వ పేజీ తరువాయి)

చాలా మంచిది. పరస్పరం సుఖాలుంటాయి! పెద్దగా నష్టాలుండవు!

పక్కగదిలో అక్క పొందుతున్న సుఖాల సౌండ్సు వింటున్న పదమూడు పధ్నాలుగేళ్ళ పెద్దమనిషికాని చెల్లెలి ఫీలింగ్సు ఎలా వుంటాయి?

ఎవడో ఒక కుర్రాడు యీ గదిలోకి కూడా సడన్‌గా వచ్చేస్తే ఎంత బాగుండుననుకుంటూ వుంటుంది. పెద్దమనిషి అయితే తప్ప ఆడపిల్లలకు కోరిక పుట్టదన్న గ్యారంటీ ఏదీలేదు. ఆ సౌండ్సూ యీసౌండ్సూ వినగా వినగా ఎప్పుడో అక్కతో గడిపిన వాడే అక్కలేని సమయం చూసి ఓ చెయ్యిపారేస్తే ఏమిటో అర్ధంకానట్టు ఓ చూపు అమాయకంగా విసిరేస్తూనే ఏంచేసినా వూరుకుంటుంది ఒళ్ళు తనది కాదన్నట్టు అక్కకంటె గొప్పగా అప్పజెప్పేసి. అలాటి చెల్లెలున్న, అంతోయింతో ఎంతోకొంత ఒళ్ళున్న అమ్మగల అక్కని మరిగినవాడిదేఅదృష్టం. మేట్నీ ఎ. సి. లో కూర్చున్న ముఖాన్నీ ఫస్టుషో ఉద్రేకాన్నీ సెకండ్ షో మత్తుకు చెందిన ఉద్వేగాన్నీ ఉరికిస్తాయి!

ఒక అత్తగారు కొడుకు ఆఫీసుకు వెళ్ళగాచూసి కోడల్ని మరొకడితో మేడమీదికి పంపించి తను వీధిగుమ్మం దగ్గర కాపలా కూర్చుంటుంది బియ్యం ఏరుతూ. ఎక్కడైనా చూశారా యీవిడ్డూరం?

సాధారణంగా ఏ అత్తా చెయ్యదాపని. చేసిందా డెఫినెట్‌గా రెండు కారణాలుంటాయి. ఒకటి మేడ మీద మేడ కిట్టడం, లేదా ప్రక్కనో అవుట్ హౌస్ కట్టాలనుకోవడం. రెండోది, పాపమా పిల్లకు అన్నీ వున్నాయిగాని ఆప్యాయంగా ఎత్తుకుందుకో చక్కని బిడ్డ లేకపోవడం! నిజం చెబుతున్నాను అంతకుమించి పాపమా ముసలిదానికి సుఖమేదీ వుండదు! ఎవడో ఆ అదృష్టవంతుడు? పొద్దున్నే ఎదురమ్మనండి మీకూ తగలొచ్చు ఓ ఛాన్సు!!

ఇందిరాగాంధి జయప్రకాష్‌ను సందర్శించింది. కామెంట్ ప్లీజ్?

సందర్శిస్తుందని తెలియగానే ప్లేటుమార్చేశాడాయన "ఆమెను కాంగ్రెస్ లోంచి తొలగించమని అనలేదు. ఆమె స్థానంలోకి మరొకళ్ళని తెండి అన్నాను" అని! ఆడగాలి మహా చెడ్డది. ఎటువీస్తే అటుమోసం!!

పూర్వం మీరు జె. పి. ని ఎంతో అభిమానించేవారు. ఆరాధించేవారు. విప్లవ వీరుడని మమ్మల్ని అందర్నీ తెగ ఆకర్షించారు. ఏమిటి అడ్డం తిరిగింది కథ?

యువకుల్నీ విద్యార్ధుల్నీ అడ్డేసుకుని ఉద్యమాలు నడిపాడు. ఒకప్పుడు విప్లవకారుడు. జనతా అధికారంలోకి రాగానే ఎక్కడెక్కడి సర్వోదయా ముసలాళ్ళనీ వెతికి పంపించాడు అధికారాల్లోకి. పైకిచెప్పేది వేరు లోపలున్నది వేరు అనిపించింది. లేకపోతే ధరలు పెరిగి ఉద్యోగాల్లేక జనం ఛస్తుంటే యీ ముసలాళ్ళ ప్రొహిబిషన్ గలాటాకు బుద్ధిచెప్పకుండా వూరుకుంటాడా? తిండి లేకపోతే పోయె 'నీళ్ళు' కూడా లేకుండా చేస్తాడా యూరిన్‌తాగే వాళ్ళకి దేశాన్ని అప్పగించి!!

ఏంచేసి వుంటే జయప్రకాష్‌మీద మీమక్కువ మరింత ఎక్కువ అయివుండేది?

తెచ్చుకున్న ఘనఖ్యాతినీ చేసిన మహా త్యాగాల ఫలితాన్నీ కాపాడుకుందుకుగాను సీటిల్‌లోనే హరీ అనివుంటే హాయిగా వుండేది ప్రాణం. నూటొక్క శతఘ్నులతో నూరుకోట్ల కన్నీళ్ళతో చరిత్రను చిరస్మరణీయం చేసుకుని వుండేవాడు!

కేంద్ర ప్రభుత్వంలో ఆంధ్రాకు స్థానం లేకుండా పోయింది. మీకేమనిపించింది జనతామీద?

ఒక్కరు గెల్చారు మన ఆంధ్రాలో జనతాటిక్కట్టు మీద. ఆ ఒక్కరూ రాష్ట్రపతి అయి కూర్చున్నారు. పెట్టుబడి సరిగ్గా పెట్టకుండా ప్రోఫిట్ అడగడం ధర్మంకాదు. వచ్చే ఎన్నికల్లోనయినా జనతాను గెలిపించండి. ప్రొహిబిషన్ పెట్టి మీ పెళ్ళాం బిడ్డలకు మేలు చేస్తాం! మీకూ ఒక ముసలాణ్ణి పంపిస్తాం గవర్నరుగా!

కాఫీ ప్లేటంతంత కళ్ళజోళ్ళు పెట్టేస్తున్నారు ఆడవాళ్ళు. ఇదెక్కడి ఫాషను?

ఫాషన్‌కాదు. మరచిపోతున్న మీకు యీ రూపంగానైనా 'ప్లేటు' గుర్తు చేద్దామని!

ఎంత ప్రయత్నించినా ఒక్కొక్క పని మనిషి ససేమిరా లొంగదు. ఏంచెయ్యాలి? కిటుకేమిటి?

"అందుకోసమే" అన్నట్టుగా చెయ్యకూడదు ఆడవాళ్ళ దగ్గర ప్రయత్నం. 'మంచివాడు' అనిపించుకోవాలి ముందు. తనంటే చాలా యిష్టం అనిపించుకోవాలా తర్వాత. ఏమీ అడగడు పాపం అన్న జాలి సాధించుకోవాలి క్రమంగా. ఇంత దయగా చూస్తున్నాడు మనం కాస్త ప్రత్యుపకారం చేస్తే తప్పేముందిలే అనుకోవాలి చివరికి. ఆ తర్వాత ఊబిలోకి దిగేసిన గునపాన్ని పింబాలిజంగా చూపించి తనే నడుపుకుంటుంది మన కథ!

కె. ఎస్. రావు—రాజోలు

ప్రభ నడుస్తుంటే వెనకనుంచి చూశానొక రోజున మద్రాసులో. మతిపోయిందనుకోండి. నిద్రపట్టడంలేదు. అవే గుర్తుకొస్తున్నాయి. ఏంచెయ్యను?

మీ వూళ్ళోకూడా దొరకచ్చు—రెండు పెద్దసైజు డన్‌లపిల్లోలుకొని కింద పారేసి పైన పడుకోండి. అంతకంటే చేసేదేమీలేదు ప్రస్తుతానికి!

మా వదినకు (అంటే మా చెల్లెలి ఆడపడుచు) నేనంటే ఎంతో యిది. ఆమెకు పెళ్ళయిపోయింది. మీ సలహా?

ఇలాగే బాధపడ్డానొక రోజున ఒక వదిన గురించి నేనుకూడా. ఆమె నాకోసమే అన్నట్టుగా గదిలోకి పోయి దీపమార్పి పడుకుంది అందరూ సావిట్లోనూ వేరే గదుల్లోనూ పడుకున్నాక. నాకు ధైర్యం చాల్లేదుకాని ఒళ్ళంతా నిప్పులా మారిపోయింది. ముక్కుల్లోంచి వచ్చేగాలికి చెయ్యి అడ్డుపెడితే చెయ్యి కాలిపోతుందా అన్నంత హీట్‌గావుంది. మనసున్న వాడికి మార్గం దొరక్కపోదన్నారు గనుక మెల్లగా చిమ్నీ దీపం తగ్గిస్తూ తగ్గిస్తూ చివరికి దానంతట అదే ఆయిల్ అయిపోయిందన్నట్టుగా ఆరిపేసి మరో అయిదు నిమిషాలు చెక్‌చేసి పిల్లిలా పోయాను గదిలోకి. అరగంట తర్వాత విడిపించుకుని బయట పడ్డాను చలికాలమైనా చెమటలు కక్కుకుంటూ! అయితే అదృష్టం,ఆమెకు పెళ్ళికాలేదు. ఆ తర్వాతనే అయింది!!

ఎంతోమంది దగ్గరకు పోయిందన్న ఆడదాని దగ్గరకు పోవడంలో థ్రిల్లు ఏముంటుంది?

ఉండదు. కాని మీరు పోయేది థ్రిల్లు కోసంకాదు. అవసరానికి. బట్టలుతకడానికి గచ్చుచాలు. కాని బండకావాలి గదా. అలాగే యిదీను!

భానుమతి హాస్పిటల్లో అడ్మిట్ అయిందట. ఏమిటో విశేషం?

లావు తగ్గమని సలహా యిచ్చాంగదా యీమధ్య. స్ట్రిక్ట్‌గాఫాలో అయిందట! పెద్ద విశేషమేదీ లేదు!

అర్ధాంగి చూశాను మళ్ళీ. సురభి బాలసరస్వతి సొగసులముందు దిగదుడవాలి మన నేటి తారల్ని. ఏమంటారు ? ఇప్పుడెలా వుంది ?

లూజులూ సైజులూ పెరిగాయి. ఫరవాలేదు యిప్పుడొస్తున్న చెరువులకంటె మెరుగే. ఇంతకుమించి వర్ణించకూడదు, నాకు వరసకి అత్త అవుతుందని చెప్పానుగా!!



అప్పుడే భరతనాట్యం చేసివచ్చినదాన్ని జీవితంలో ఒక్కసారైనా రుచి చూడగలిగినవాడిదే జన్మ అన్నాడు ఒక శృంగార శాస్త్రకారుడు. ఎక్కడి కక్కడ ఏ భాగానికాభాగం చక్కగా లూజులూజుగా రెడీఅయి వుంటుందట అప్పుడు! మురళీమోహన్‌కి ఆ అనుభవం ఎక్కడోతగిలివుండచ్చు సొంతపెళ్ళానికి ఆ డ్రెస్‌వేయించి డాన్స్‌చేయించి మీదకు లాక్కుంటున్నాడు. 'భద్రకాళి'లో చూడచ్చు ప్రేక్షకులు పైట్‌గా తయారైన జయప్రద శృంగార చేష్టలు!

ఎడిటర్స్ మెయిల్

కాగడాలో స్టిల్ చూశాక నాకు రాజసులో చనమీద మరింత మోజేర్పడింది. ఎంతిస్తే వస్తుంది?

నాట్యానికైతే నాలుగైదు వేలౌతుంది. అంతకుమించి నేనడగలేకపోయాను అనేకసార్లు ఒంటరిగా ఒకే కంపార్టుమెంటులో తెల్లవార్లూ ట్రావెల్ చేసికూడా. పైకెంత సెక్సీగా కనుపిస్తుందో అంత సాంప్రదాయంకూడా వెలిగిస్తుంది. పిసినిగొట్టు!

కవిత అలా ముందుకొచ్చినట్టే వచ్చి మెల్లిగా వెనక్కి పోయిందేమిటి ?

నాజూకుతనాలుబాగున్నాయి నాజూకుతనాలుబాగున్నాయి చిన్నచిన్న ఎత్తులు బాగున్నాయి చిన్నచిన్న ఎత్తులు బాగున్నాయి పిటపిటలాడే చిన్నపిల్ల పిటపిటలాడే! చిన్నపిల్ల అంటూ తెగ దిష్టికొట్టేశాంగాఆమధ్య - తద్రిజల్టుగా అట్లూరి పూర్ణచంద్రరావు అర్జంటుగా ఓ ఫ్లాప్ పిక్చరుతీసిపారేశారు ఆమెను వేసి. అంతే సంగతులు!!

వి. ఎల్. ఎన్. రావు—చీరాల

పదిహేనేళ్ళ కన్నెపిల్ల, ముప్ఫయ్ అయిదేళ్ళ బొద్దుగావుండే ప్రౌఢ ఒకేసారి అవకాశమిస్తే ఎవర్ని ఎన్నుకుంటారు మీరు?

మందుకు ముందైతే పదిహేనేళ్ళది చాలు. దానికి మందిస్తే గదంతా ఖరాబుచేస్తుంది అలవాటు లేకా మరింత తీసుకోలేకా. సుఖానికి మాత్రం ప్రౌఢ కంటె యీ సరుకే మెరుగు, మనం అట్టే కష్టపడకుండా దంపినమ్మకి బొక్కిందే కూడన్నట్టుగా చటుక్కున తృప్తి పడిపోతుంది. ప్రౌఢతో వ్యవహారం అలాసాగదు. సంగీత సభలో ఆలాపనలా ముందుసాగే లాగుడూ పీకుడూ చాలా వుంటుంది. ఆతర్వాత కథ కూడా అంత తొందరగా పెటిల వదు. ఇంతలో కొంప మునిగినట్టు పాడురాత్రి తెల్లారి కూర్చుంటుంది!

కొత్త పిల్ల మాధవికి మీసందేశం?

అనవసరం. హీరోలకి నోట్లో పెడుతోంది. సరదాగా కలకలా నవ్వుతూ పెట్టించుకుంటోంది. మొన్న పుట్టిన రోజున చూశాను, కృష్ణంరాజుకు పెట్టిందేగానిమనకిపెట్టలేదు—అందించింది తప్పితే. ఇంక మన సలహాలెందుకు!

దేవుడున్నాడన్న నమ్మకం ఎప్పుడేర్పడింది మీకు? ఎలా ఏర్పడింది?

జీవితంలో యిబ్బందులన్నవీ మనోవేదనలన్నవీ చాలా వచ్చాయి. కాని ఏనాడూ నాకున్న చక్కని సన్నిహితుల కారణంగా డబ్బుకిగాని ఆడదానికిగాని యిబ్బంది పెట్టలేకపోయాడతగాడు. అంతే కాదు. ఒకరోజున తెల్లవారితే వెయ్యి రూపాయలు కావాలి. హోప్స్‌లేవు. మొండిగా నిద్రపోయాను దేవుడనే అతగాణ్ణి నాలుగు తిట్టుకుని. ప్రొద్దున్నే యిద్దరొచ్చారు నిద్రలేపుతూ. "మాది తాడిపత్రి. సినిమా తీస్తున్నాం. మా కథ(స్క్రిప్టు) మీకు చూపించి సలహా తీసుకోమన్నారు మాజిల్లా ప్రెసిడెంటుగారు" అంటూ ఓ స్క్రిప్టు నాచేతికిచ్చారు. వెయ్యి రూపాయల కవరు నాచేతిలో కుక్కి చక్కపోయారు "మళ్ళీదర్శనం చేసుకుంటా"మంటూ. ఇప్పటికీ రాలేదు వాళ్ళెవరోగాని! స్క్రిప్టు నాదగ్గరే వుంది! రామలక్ష్మణులు రామదాసుకోసం తానీషాకు డబ్బు చెల్లించారన్నది ఆ రోజు నిజంగా నమ్మాను నేను!



ఈ బుట్టజాకెట్టు భుజాల్లో నిగనిగలూ ఎత్తులకు చెందిన మెత్తదనాలూ బుగ్గల్లోషేడ్సూ 'తల్లిదండ్రుల' రోజుల్లోలేవు వై. విజయకు. పదిపిక్చర్ల తర్వాత పరిశ్రమ వీటిని కడుకమ్మగా తీర్చిదిద్దుతుంది. ఆ పక్కనున్న పిల్ల రజని.. వయస్సులో చిన్నదైనా అనుభవంలో వై. విజయకన్న ఆరితేరినదన్న యదార్థాన్ని పక్కలకు జారిన పైభాగాలు నిరూపిస్తున్నాయి. యీ రెండు పిల్లులూ యీపోజుల్లో ఏ ఎలకను పడతాయన్నది 'కన్నవారిల్లు'లో చూద్దాం!

మాయింటి పక్క ఓ అమ్మాయి వుంది. అచ్చు శారదలా వుంటుంది. మేనరికం యిచ్చి చేశారుపెళ్ళి. పెళ్ళయిన ఆర్నెల్లకి ఆయింటి ప్రక్కన వున్న ఒక ముస్లిం యువకుడితో చెక్కేసింది బొంబాయికి. అతగాడు ఆమె నగలన్నీ ఖర్చయే దాకా వుండి చక్కా పోయాడు. చావలేక పుట్టింటికి చేరింది మళ్ళీ. వాళ్ళన్నయ్య చంపేస్తానని మీద కురికాడు. నేను అడ్డుపడి ఆపుజేశాను. మీరైతే ఏంచేస్తారు?

నేనూ అదే చేస్తాను మీకంటె కాస్త గట్టిగా అడ్డుపడి. చూస్తూ చూస్తూ శారదలాటి పిల్లకు అన్యాయం జరగనిస్తామా, కావాలంటే పోయిన నగలు కొనిపెట్టేస్తాంగాని!!

అన్ని దానాల్లోకీ ఏ దానం గొప్పది ?

రెండర్థాల్లో చెప్పి నవ్వించగలనుగాని యీ ప్రశ్నకు అపని చెయ్యను. అడుక్కుతినే పసిపాపల తల్లులకు పదిపైసలో పావలాయో పారేసిపొండి. రెండుపైసలైనా దేవుళ్ళాటి ఆ పాపపాలల్లోకి చేరుతుంది. వారానికో పదిరోజులకో నలుగురికి మీ సరసన భోజనం పెట్టండి. నెక్స్ట్ బర్త్‌కు దేవుడూ భోజనం రెండూ వుంటాయి మీకు!

వాణిశ్రీ మిమ్మల్నిగురించి దురుసుగా ఆడిపోసుకుంటోంది. ఘాటైన జవాబివ్వలేరూ?

ఆడిపోసుకోవడం ఆడతనం. ఆడదాన్ని వర్ణించినట్టే గౌరవించడం మాత్రమే తెలుసు నాకు. మనం తిట్టకూడదు!!

నిన్న మొన్నటి చిన్నపిల్ల రోజారమణి యింతింత సెక్సు పాకాలు ఎలా సాగదీసుకోగలుగుతోంది?

అతిగా చూపిస్తోంది గనుక అందులో కొత్త నటన కనిపిస్తోందిప్పుడు నాకు సహజంగా సాగడంకన్న. నిజానికి వెనకనుంచి ఆక్రమించుకుంటే ముందు తడి తగిలే వయస్సిదే! ఇప్పుడా స్టేజి దాటిందామె!!

తొలిరేయి రాత్రికి ఆడపిల్లకు అన్ని బంగారు నగలూ వడ్డాణాలూ పెడతా రెందుకు అనవసరంగా? అడ్డుపడి గీసుకుంటాయన్నదైనా తెలియదా ?

అవన్నీ ఒక్కొక్కటే తీసి పక్కన పెట్టేంతవరకూ ఆగలేనివాడికి అడ్డమే మరి! ముక్కుపుడక గీసుకుపోయి ముక్కున రక్తం మరకతో కొంపకు చేరాడీమధ్య నా మిత్రుడొకడు. గీసుకున్న స్థలాన్ని పరిశోధించి వెతికి వెతికి ఆ ముక్కుపుడకే పట్టుకుందీ మధ్య అతడియిల్లాలు! ముక్కుపుడక దగ్గర్నుంచి తీసేస్తే తప్ప తొందరపడకూడదు మగవాడు. ఇదీ జరిగిందొకచోట ఒక హొటల్లో యీమధ్య. తెల్లవారుఝామున ముక్కు పుడకతో సహా అన్నీ పట్టుకు చెక్కేశాడు ఒక తార దగ్గర ఒక "బొంబాయి ప్రొడ్యూసరు" !

నరకం ఎప్పుడు ఎక్కడ కనిపిస్తుంది మనిషికి?

లిమిట్ లేకుండా తెల్లవార్లూ మందు కొట్టేసిన మర్నాడు కనిపిస్తుంది చావు యీక్షణమా ఆక్షణమా అన్నంత దగ్గర్లోకి వచ్చి కూర్చోగా!

సరైన నిజమైన సుఖం ఎప్పుడు ఎక్కడ దొరుకుతుంది మగవాడికి?

మరోలా చెప్పాలంటే కష్టంలోవున్న వాళ్ళని కాస్తయినా ఆదుకోగలిగామన్న సంతృప్తి లభించినప్పుడు!

మనిషి సర్వస్వాన్నీ మరచిపోగలిగేదెప్పుడు?

శృంగారం సాగ్గా సాగ్గా వచ్చే చివరి క్షణంలో!

ఎడిటర్స్ మెయిల్

శ్రీనివాస్—గుడివాడ

నిజం చెప్పండి. మన తెలుగు తారల్లో మీకు నచ్చిన అందగత్తె ఎవరు?

చంద్రలేఖలో రాజకుమారి తర్వాత యింతవరకూ నాకలాటిది కనబళ్ళేదు. మరీ నాసిరకం వచ్చేసింది రానురాను. ఆడదైతే చాలు సరిపెట్టేసుకుంటున్నారు మందుమత్తులో కొందరు దర్శకులూ నిర్మాతలూ!

ఎస్. రామ్మూర్తి—కాకినాడ

ఓ తెలుగుసినిమా చూశాను యీ మధ్య. సినిమాకు తీసుకెడతానన్న భర్త కాస్త ఆలస్యంగా వచ్చేసరికి మేడమీద అద్దెకున్న వాడికౌగిట్లోకి చేరిపోతుంది కవిత. మొగుడికి ద్రోహంచేసే యిలాటి ఆడవాళ్ళకి శిక్ష ఏమిటి?

"మగడు మగండటన్న మది మక్కువ ఎవ్వనియందో ఆత్మకింపగునతడెవ్వడో"అతడే మగడనీ, అతన్నికూడా కాదని "అన్యగూడినన్ తగదది"అనీ జడ్జిమెంటు చెప్పింది శశాంక విజయంలో గురుపత్నితార. సినిమా తారల్లా యీ తార హిపోక్రాట్ కాదు. ఒప్పుకుందాం!

మా లత లతలా అల్లుకుపోయింది నన్నొకప్పుడు. పెళ్ళిదగ్గరకు వచ్చేప్పటికి మరొకడిచేత కట్టించేసుకుంది. ఏమిటంటారు కారణం?

లతకు రోజుకోసారైనా కాసిని 'నీళ్ళు' పోస్తూ వుండాలి ఓపిగ్గా. ఎంతసేపల్లుకుంటుంది మీకాబుద్ధి లేకపోతే!

నా చిన్నప్పట్నుంచి చూస్తున్నాను. అలాగే వుంది జమున. వయస్సెంత?

తక్కినలేటెస్టు తారలతో పోల్చిచూస్తే పద్దెనిమిదేళ్ళు. ఆడదానిదగ్గర చూడాల్సింది వయస్సుకాదు. మొసాయిక్ ఫ్లోరింగ్‌లా మెరిసే బలమైన ధృడమైన విగ్రహం!

పెరు ఒకప్పుడు శృంగారానికి పరుపుకంటె పరిశుద్ధమైననేల మెరుగన్నారు. యీమధ్య నేమో పక్కలూ పరుపులూ అంటున్నారు. నిజంచెప్పండి. ఏది మెరుగు?

క్రింద మెత్తగా వుండడంకంటె గట్టిగా వుండడం మెరుగెప్పుడూ. ఆవకాయ కాయ తరిగినట్లు కసుక్కున దిగి బుసకొడుతుంది సెక్స్!

అన్నకు 'అవసరం' తక్కువని తేల్తోంది మీ రాతల్నిబట్టి. అంత పసందైన విగ్రహం వుండి అదేంఖర్మ పాపం?

పొద్దు తిరుగుడు పువ్వులుంటాయి కొన్ని. అందానికే తప్ప అలంకరణకు ఉపకరించవు! అయినా మనదగ్గర అలా నటించి వుండచ్చు. నిజం అని ఎందుకనుకోవాలి మన అమాయకత్వం కాకపోతే!



చీర బాగుందా అందీమధ్య ఓ సుందరాంగి పల్చగా విప్పిచూపిస్తూ. బాగున్నాయి అన్నాడు కాగడాశర్మ ఆ పైకి చూస్తూ. 'ఛా! మీరెప్పుడూ యింతే. కొత్త చీర కొన్నానని చూపిస్తే మీ బుద్ధి పోనిచ్చుకున్నారుగాదు' అంది ముక్కు కాస్త నలుపుకుని కళ్ళు ఇన్విటేషన్‌కార్డుసైజుల్లో కళ్ళల్లోకి విసిరి. "ఆడదాని చీర బాగుందో లేదో ఆడది చెబుతుంది. ఒంటితో తప్ప చీరతో పనుండదు మగాడికి" అన్న శృంగార తత్వమేదో నిరూపించబోతోంది మనకు జయచిత్ర రవీంద్రా ఆర్టు పిక్చర్స్ వారి 'లోమేరేజ్'లో!

డబ్బు సంపాదించుకుందుకు మాత్రమే అలవాటుపడ్డ స్త్రీకి టేస్టు వుండదని నా నమ్మకం. ఏమంటారు?

టేస్టు వుంటుంది. కాని ఏదో చెత్త తెగతిని తెగతిని త్రేన్చేదానికి ఆకలుండదు. ఆరాటముండదు, అంతే! పదిసార్లు భోజనంచేసి పదిసార్లు కడిగి పారేసిన కంచానికి ఆకలుంటుందా?!

హిందీతారలందరూ హీరోల వెనకబడుతూ వుంటారు. హీరోల మెప్పుకోసం తాపత్రయపడుతూ వుంటారు. నిజాయితీగా ఒప్పుకుంటూ వుంటారుకూడా. మన తెలుగుతారలు అలా ఒప్పుకోరు. కారణం?

పతి అన్నవాడు లేకపోయినా పాతివ్రత్యం మీద నమ్మకం ఎక్కువ గనుక. నలభైయ్యేళ్ళొచ్చినా మగాడి అవసరం తక్కువ గనుక!

బ్లాక్‌మైల్ చేసి ఆడదాన్ని అనుభవించడానికీ రేప్‌కీ తేడా ఏమిటో చెప్పగలరా?

రేప్ అంటే బొత్తిగా యిష్టంలేని దాని మీద అమాంతంగా దాడి జరపడం. విజయం సాధించినా అందులో ఆపిల్ల పొందిన సుఖముండదు. భయంతోనో అవసరంకోసమో వచ్చిన ఆడది అలా కాదు. మధ్యలోనయినా ఎంతోకొంత పారవశ్యంలో తనూ పడుతుంది. మొదట ముఖం కాస్త అటూ యిటూ తిప్పుకున్నా ఏదో ఒక క్షణంలో అందించేస్తుంది. వెనకలమీద చేతులు ముందుల మీదకు ప్రాకుతున్నకొద్దీ మొదళ్ళు మీదమీదకు తోస్తుంది ఒత్తుకుంటూ ఒరుసుకుంటూ! దీనికీ రేప్‌కూ పోలికలేదు!

బి. హెచ్. సుబ్రహ్మణ్యం—రాజమండ్రి

సినిమాల్లో భర్తగదిలోకి పడుకుందుకు వెళ్ళేముందు భార్య పాలగ్లాసు పట్టుకువెడుతుంది. ఎందుకు?

పోయిన ఓపికను వెంటనే సమకూర్చిపెడతాయి పాలు మగవాడికి. లేదాన్నిగ్రహాన్నీ ఓపికనూ మరింతగా సమకూరుస్తాయి. ఆడామగా కాస్సేపు మరింతగా రామ రామ కృష్ణ కృష్ణ అనుకోగలగాలంటే ఇవివాలా అవసరం అన్నది కనిపెట్టారు మనపూర్వులు. ఇంతకు పదింతల కిక్కూ నిగ్రహమూ సమకూరుస్తుంది లిక్కర్. ఆ సుఖాన్ని నిషేధిస్తామంటారు జనతావాళ్ళు! కిక్ అక్కర్లేని నక్కలు!

సీతాకల్యాణంలో నటించిన (గంగగా) వాణిఏమై పోయినట్టు? చక్కగా అందంగా వుందిగదా?

కొత్తకుర్రాడికి ఛటుక్కున దారి దొరకదు. వెతుక్కునేలోపల కావలసిందేదో అయిపోయి బిక్కు బిక్కుమంటూ లేచిపోతాడు. కొంతమంది క్రొత్తతారలుకూడా అంతే. సరైన దారి దొరకదు. చెప్పగలవాళ్ళని చేరనివ్వరు. వాణికి మంచి పర్సనాలిటీవుంది. పొడుగుంది, పద్ధతులే తెలియవు!!

అంతచక్కటి వాణిలాటి సుందరాంగిని ఒదిలేసి బాపు తన తనపరి చిత్రాల్లోకి వేరే పిల్లల్ని పట్టుకొస్తాడెందుకు?

వెరైటీకావాలని ఎవడు కోరుకోడుగనుక? వాణికంటె అందగత్తెలు కాకపోవచ్చు—వెరైటీ వెరైటీయేగదా! పని పిల్ల పాచిపని చేస్తుందని అసహ్యించుకుంటామా అవకాశం అర్థాంతరంగా మీదపడితే?

మనసినిమాల్లో సాధారణంగా సత్యభామకంటె రుక్మిణే అందంగానూ ఆకర్షణగానూ సెక్సీగానూ వుంటుంది. మరి కృష్ణుడు సత్యభామ వెనకాలే పడ్డంలో అర్థమేమిటి?

ఆడదాని అందమే కౌంట్ కాదు మగవాడు అక్కడ మునిగిపోవడానికి. కొన్ని కొన్ని పట్లూ ఊపులూ పద్ధతులూ వుంటాయి కొందరి దగ్గర. ఓ కాలేజీలో ఓ ప్రొఫెసరుగారు బంగారం రంగుండే పెళ్ళాన్ని అవుట్‌హవుస్‌లో అద్దెకుండే బ్రహ్మచారి గురికి ఎరజేసి పక్కవీధిలో ఓ పెంటకుప్పకు రెండతస్తుల మేడకట్టించి యిచ్చాడు తను కాబూలప్పులపాలై పోయి! ఇక్కడ లేనిదేదో అక్కడ దొరికి వుంటుందతడికి!

కృష్ణ నిర్మిస్తున్న పట్నవాసం ఎలా నడుస్తుందంటారు?

బ్రహ్మాండంగానడుస్తుంది. నవరసాలూ నిండిన రంజైన కథ. కథ వింటుంటేనే కడుపుబ్బ నవ్వొచ్చిందినాకు. నా నమ్మకం రానున్న చిత్రాలన్నీ హిట్సే. పంచాయితీ ఒక్కటి మాత్రం ఓ మాదిరిగా పోవచ్చు. బడ్జట్ పద్ధతులు కొంత దెబ్బతీశాయి యింతవరకూ!

బొబ్బిలియుద్ధం సీతారామరాజువంటి చిత్రాల నిర్మాణానికి ఎన్. టి. ఆర్. ఏనాడూ పూనుకోకపోవడానికి కారణం?

పురాణాలు తప్పితే చరిత్రలంటే ఎందుకో కాస్త భయం ఆయనకు. అయినా, తీశారుగా యిప్పుడు చాణుక్య చంద్రగుప్త! మగధ సామ్రాజ్య వైభవాన్ని స్టూడియోసెట్స్‌లో ప్రతిబింబించెయ్యగలరాయన — మహాభారత యుద్ధాన్ని యాభై మందితో ముగించేసినట్టు!

టర్స్ మెయిల్

హర్షవర్ధనుణ్ణి హిమవత్పర్వతాలవరకూ తరిమికొట్టిన ఆంధ్ర పులకేసి కధను తెరకెక్కించి తరించవచ్చునుగదా రామారావు గారు?

తరించవచ్చును. తరించుటకు ఉపాయములు పలురకములు. ఆయనకు కొన్ని రకములుండనే యున్నవిగదా! మరి ఏల కొత్త యత్నములు?

ఈ విధంగా చూస్తే నిజంగా హీరో కృష్ణ ప్రశంసా పాత్రుడు. ఆ మాత్రం ధైర్యం యీ పెద్ద హీరోలకు లేకపోవడానికి కారణం?

జబ్బులు తగులుతాయన్న భయం గలవాడు వ్యభివారమూ లాభాలు రావన్న భీతిగలవాడు రిస్కీ వ్యాపారమూ చెయ్యలేరు. అందరూ ఒకలా వుండరు!

మంజులా మందూ అంటూవుంటారుమీరు మందులేకపోతే ఏదీ చెయ్యలేరా మీరు?

నేనేకాదు ఎవరూ చెయ్యలేరంతగా. టైమ్ తెలిసిపోతుంది ఎంతసేపట్నుంచి జరుగుతోందన్నది గుర్తుచేస్తూ. మందు కొట్టి ముందుకు సాగితే పన్నెండు గంటలు ఒంటిగంటగానూ ఒంటిగంట రెండున్నర గంటలుగానూ మారిపోతూ వుంటుంది గోడ గడియారంలో. రాటకు కట్టిపారేసిన దున్నపోతు రాటచుట్టూ తిరుగుతున్నట్టుగా గదంతా దేకుతూనే వుంటుంది జంట, మధ్య మధ్య గోడలు అడ్డొస్తుంటే పక్కకి నెట్టేస్తూ!

ఎస్. రామకృష్ణ—భీమవరం

రుక్మిణీ అరండేల్‌ను రాష్ట్రపతిగా చేద్దామనుకున్నారు ప్రధాని మొరార్జీదేశాయ్. రుక్మిణి చేసివుంటే ఎలా వుండేది?

రాష్ట్రపతి భవనం కిటకిటలాడుతూ వుండేది. వచ్చిపోయే విదేశాల అధినేతలు రెస్టుకోసం కొంత కాలం యిక్కడేవుండి పోయేవారు, మద్రాసు గవర్నరు పట్వారీకి శివశంకర్ మహరాజ్ గెస్టుగావచ్చి రెస్టు తీసుకుంటున్నట్టు!

వి. కె. సుబ్బారావు—విజయవాడ

ఇప్పుడు ఇందిరాగాంధీ పొజిషన్‌లో మీరుంటే ఏంచేసేవారు?

అపరాధమైపోయిందని దేశానికొక క్షమాపణ చెప్పిపారేసి పది బహిరంగ సభల్లో నాకేమీ తెలియదంటూ గట్టిగా ఏడిచేసేవాణ్ణి. పదవిపోయినా పింపతీ మిగిలేది. అదికూడా పోగొట్టుకుంటోంది అతి తెలివికిపోయి!

సంజయ్‌గాంధీ కిక్కురుమనడం లేదు. ఎందువల?



ఒంటినిండా అన్ని నగలు దిగేసిన తర్వాత ఛస్తే కనబడదు ఆడదానికి మగవాడిలో ముంచుకొచ్చిన ముసలితనం. చీర పెళపెళ్ళాడుతోంది. ముఖం ఘుమఘుమలాడుతోంది. వాటికితగ్గ సుఖం అతడిస్తాడన్నదికాదు ఆమె ఆశ, ఎంతో కొంత కోపరేట్ చెయ్యడం ధర్మమన్నది మాత్రమే తెలుసు. పక్క సిద్ధంగావుంది. ఆ చీర అడ్డు ఎంతసేపుంటుందన్నది 'జీవితమే ఒక నాటక'లో చూద్దాం!

ఎంత దమ్మున్నవాణ్ణయినాసరే తీసుకెళ్ళి నాలుగు క్రిమినల్ కేసుల్లో యిరికించండి. సరైన తిండీ తిప్పలూ లేకుండా ఆచెట్లక్రిందే చస్తూ కూర్చుంటాడు. ఇక కిక్కురు మనగలిగేదెక్కడ? !

మీరే జనతా ప్రధానమంత్రి అయితే ఇందిరమా సంజయ్‌నీ ఏంచేసేవారు?

సంజయ్ కుర్రతనపు తప్పులు చేశాడు కొన్ని పదిమంది చుట్టూచేరి పెద్దవాణ్ణి చేసి కూర్చోబెట్టాక. నేనైతే క్షమించి రుక్సానాకిచ్చి దగ్గరుండి రెండో పెళ్ళి జరిపించేసి 'సూర్య' పత్రికతో సహా మేనకకు ఎయిర్‌పాస్ యిచ్చేస్తాను. ఇందిర ఆడది. కృష్ణకుమారికి పూర్వం పొలంలో ఓ బంగళా వుండేది. అలాటి బంగళా ఒకటి ప్రజల డబ్బుతో ఏర్పాటు చేయించి వినోబా బావే ధీరేంద్రబ్రహ్మచారి వగైరాల్ని కంపెనీగా తోలేస్తాను!

షావుకారు జానకికి మీమీద కోపం వచ్చి వుంటుంది?

కోపందేనికి? నటీనటులకు నటించడానికి ఎంత అధికారం వుందో పత్రికల వాళ్ళకి రాసుకుందకూ అంత అధికారం వుంది. అది ఆవిడకు మీకంటె బాగా తెలుసు!

జానకికీ తకిన తారలకూ తేడా?

జానకికి నయాపైసా ఎత్తుకూడా హిపోక్రసీ తెలియదు. ఎంత నిండుగా నవ్వుతుందో అంత నిఖార్సైన నిర్మలినమైన మనస్సు!

యం. సిద్ధాంతి—విశాఖ

మీరెప్పుడూ ఆడవాళ్ళ ముఖ చిత్రాలే వేస్తారు. మగవాళ్ళవి వెయ్యరు. కారణం?

ఆడది ప్రకృతికి ప్రతిబింబం. నిమ్నోన్నతాలతో కూడిన సృష్టి సౌందర్యమంతా ఆడదానిలో గూడకట్టుకుని కూర్చుంది. మగవాడికేముంది వెయ్యడానికి—వున్నదేదో అవకాశమొచ్చినప్పుడు బయట కొచ్చేదే తప్ప!

కొండరాడపిల్లలు మదించిన గిత్తల్లా ఎదుగుతారే తప్ప తొందరగా పెద్ద మనుషులు కారు. కారణం?

ఎపత్తయినా అవుతుంది ఆఘాట్‌లో పారేస్తే. చుట్టుపట్ల వుండే సరుకు నపుంసకపు సరుకైనప్పుడే వస్తుందా యిబ్బంది!

కిటికీ దగ్గర నిలబడి కళ్ళప్పగిస్తుందే తప్ప ఎంత ప్రయత్నించినా గడపదాటి నాగదికేసి రావడంలేదు ఎదురింటి పిల్ల. ఏమిటి ఉపాయం?

సమయం చూసి మీరు వెళ్ళడానికి భయంగా వుందా? ఆడపిల్లమీద ఎంత సులువుగా తోసేసారండి నేరాన్ని!

ఓ అమ్మాయిని ప్రేమించాడు నా స్నేహితుడు. ఎన్నోఉత్తరాలు రాసుకున్నారు యిద్దరూ. అబ్బ! ఆ ఉత్తరాలు చదువుతుంటే ఆ యిద్దరూ పడ్డ సుఖానికి యీర్ష్య కలిగిందంటే నమ్మండి. ఇప్పుడా పిల్ల మరొకణ్ణి చేసుకుని వెళ్ళిపోయింది తల్లిదండ్రుల కారణంగా. మావాడు యిప్పటికీ వెళ్ళి వస్తూనే వున్నాడామె వూరుకి ఉత్తరాలడ్డం పెట్టుకుని. తప్పవునా కాదా?

ఆమెకిష్టమై ఒదల్లేకపోతే మనమెవళ్ళం తప్పనడానికి? ఉత్తరాలడ్డం పెట్టుకుని బ్లాక్‌మైల్ చేస్తేమాత్రం నరికిపారేసితలకాయి తీసుకునితిన్నగా పోలీస్ స్టేషన్‌కి చక్కాపోండి. తప్పా తప్పన్నరా!!

ఎ. వి. ఆర్. శేఖర్—కడప

మీకు వెన్నెలంటే యిష్టమా? చీకటంటే యిష్టమా?

పల్లెటూళ్ళలో అయితే వెన్నెలయిష్టం పట్నవాసాల్లో అయితే చీకటి యిష్టం. వెన్నెల కదా అని హాయిగా అమ్మాయిని వేసుకుని బాటిల్ పెట్టుకుని టెర్రెస్ మీద కూర్చుంటే, సగం పనిలో కనబడ్డారు మాకేసే చూస్తూ మా మేడకంటె ఎత్తయిన మేడల మీద వాళ్ళంతా! ఛా ఛా! సిగ్గుభిడియాలు పోయాయి జనానికి!!


ఒక రోజున ఒక సినిమాకి వెళ్ళాను. చేతులకు చేతులు తగిలిస్తూ మరింత దగ్గరగా చేరుస్తూ కూర్చుందొకావిడ నాపక్కని. ఎలావుంటుందో చీకట్లో సరిగా ముఖం కనబడలేదు. ఎంతైనా ఆడదేగదా అన్న ఉద్రేకం రగిలింది నాలోకూడా. కాలితో కాలు నొక్కాను. కాలికి కాలు పెనవేశాను. మెల్లిమెల్లిగా చెయ్యి ఎక్కడెక్కడికో మరీ మెత్తని స్థలంలోకి పోనిచ్చాను ఆవిడ కాస్త సిగ్గుపడడం అడ్డుపెట్టడం అభినయిస్తున్నా. యింతలో విశ్రాంతి. నలభై ఏళ్ళుంటాయి. చామనచాయ, కాస్త సన్నంగావున్నా బలంగా వుంది. మా ఆవిడ వాళ్ళక్కగారింటికి పొరుగూరు వెళ్ళింది గనుక హాయిగా కొంపకే పట్టుకుపోయాను. రాత్రి ఓగంట గడిపి 'మొన్ననే ట్రాన్స్ఫర్ అయి యీ వూరొచ్చాం. మా ఆయన వూరుకెళ్ళారు. తెల్లవారుఝాము బండికి వచ్చేస్తారు' అంటూ వెళ్ళిపోయింది రిక్షా ఒకటి తెచ్చిపెడితే వందనోటొకటి బ్లౌజులో కుక్కుకుని. ఆ తర్వాత మర్నాడు మా ఆవిడ వచ్చింది. వాళ్ళ పిన్నిగారు వస్తారని నానా హడావిడీ చేసింది. ఆవిడ రానేవచ్చింది మొగుడితో. తీరా చూస్తే ఆవిడేయీావిడ! గతుక్కుమన్నాను. ఆవిడా నన్నుచూసి నిర్ఘాంతపోయింది. ఇకముందు నాకు మీ సలహా?

జరిగిందేదో జరిగిపోయాక యింక సలహా దేనికి. ఆ వయస్సున్న ఆవిణ్ణి చూసేశాక పెళ్ళాం పుల్లగా కనిపించక తప్పదు. ఇటుమాత్రం అన్యాయానికి తలపడకండి. అంతకంటె మహాపాపం! అదొక్కటే సలహా!

కొత్త 'కథానాయకి' మాధవి పుట్టినరోజు జరుపుకుందీమధ్య మద్రాసులోని హొటల్ పామ్‌గ్రోవ్‌లో. పత్రికలవార్నందర్నీ పిల్చింది. ఒకరిద్దరు దర్శకులూ ముగ్గురు నలుగురు నటులూ కూడావచ్చారు. హోరుగాల్లో కేక్‌మీద దీపాలు వెలగలేదు. ఓ బుట్ట అడ్డంపెట్టుకుని ఓ దీపం వెలిగించి దాన్ని ఊదేసింది. ఆ తర్వాత 'నాకు పదహారేళ్ళు కాని ఒక్క సంవత్సరమే అనుకోండి' అంది. 'నువ్విచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ బులిటిన్‌లో పదిహేడేళ్ళు అని రాసుకున్నావు?' 'అన్నాడు కాగడా శర్మ. కాస్త తడబడి' అవును, 'పదిహేడేళ్ళే. పదహారుకాదు' అంది మాధవి. క్రొత్తగావచ్చిన వస్తున్న పిల్లలందరూ హీరోలతో చాలా చనువుగా 'అదో'లా వుంటున్నా రనడానికి మాధవి అంతగా భిన్నంకాదు. కేక్ ముక్క కృష్ణంరాజు నోట్లోనూ మురళీమోహన్ నోట్లోనూ పెట్టింది లాలనగా అప్యాయంగా 'అదో' లా చూస్తూ. పత్రికలవాళ్ళ నోట్లో పెట్టలేదు. చూసింది చూసినట్టు రాసుకుందుకు పనికొస్తారేతప్ప మరిదేనికి పరికొస్తారు గనుక పిల్ల! మాధవికూడా పసిగట్టేసిందీసత్యాన్ని.

మొట్టమొదట మాధవి పనికొస్తుందని ముచ్చటపడ్డవారు కాంతారావుగారట. తర్వాత ఆయన కారకుడుగా పరిశ్రమలోకి అడుగుపెట్టిందట. ఈ కధ కాంతారావుగారే వివరించారు సభకు, మాధవి తనకు ఎప్పుడు ఎక్కడ ఎలా తటస్థపడిందీ వివరిస్తూ. ఆమెగురించి కాగడాశర్మను మాట్లాడమన్నారు తర్వాత. 'కాంతారావుగారు చూసేశారు గనుక మాట్లాడ గలిగారు. నేనూ ఎంతో కొంత చూసి, గ్రహించి, అవకాశం దొరికితే వచ్చే పుట్టినరోజున మాట్లాడతాను' అన్నాడు శర్మ నలుగురూ నవ్వుతుండగా. 'మీరు ముందుగా చూసిన వాళ్ళు గనుక మీరే ఆమెను గురించిమాట్లాడ్డం ధర్మం. శర్మగారు చెప్పింది నిజం' అన్నాడు మురళీమోహన్ కాంతారావును కుర్చీలోంచి లేపుతూ. మరోసారి సభ గొల్లుమంది.

మాధవి చెప్పుకోదగ్గ అందగత్తెకాదు తెరకు పనికొచ్చే ముఖం తీరు కాస్త వుంది. అతి సర్వసాధారణమైన ఆడపిల్ల. రాగాపోగా వయస్సు కాస్త జతపడింది. టేలంటు కొంత నిరూపించుకుంది 'స్నేహం' చిత్రంలో. బాపూ చిత్రాల్లో రాణించిన వాళ్ళందరూ బయటి చిత్రాల్లో రాణించగలరన్న గ్యారంటీలేదు. బౌనా ఫొటోగ్రఫీ బాపూ డైరెక్షనూ ఆర్టిస్టులు లేని హంగుల్ని సమకూర్చి ఎక్కడెక్కడో నిలబెడతాయి. ఆ టేలంటు తక్కిన వారిలో కొరవైననాడు మాధవి మాధవి గానూసంగీత సంగీతగానే మిగిలిపోతారు. అణకువ, నవ్వుముఖం, కాస్త తక్కువ పిగ్గూ అన్నీ వున్నాయి మాధవిలో పరిశ్రమకు పనికొచ్చే లక్షణాలు. పోతే కాస్త కల్చర్ నేర్చుకోవాలి. పత్రికల వారితో పరిచయాలు జరుగుతుండగా ఎవరో హీరో గారు వచ్చారని ఎదురు పరుగుతీసింది మధ్యలో. వచ్చినాయనముఖ్యుడే కావచ్చు, పిల్చిందీ పరిచయం చేసుకుంటున్నదీ పత్రికలవాళ్ళని! ఇలాంటివి కనీసం 'నటన' వరకైనా అలవర్చుకోవాలి ఆమె. మాధవి తండ్రిగారు నిష్కపటి. కల్చరున్న మనిషి. కూతురికి కాస్త తర్ఫీదు యివ్వాలి వాటిలో!



ముద్దబంతి పువ్వులావుంది ముఖం. భుజాలకు తగిన బ్లౌజు కుట్టాడు టైలరు. పద్మాలయవారి పట్నవాసానికి ప్రారంభోత్సవం జరిగింది ఊటీలో. త్రిమూర్తి ప్రొడక్షన్స్ అధినేత శ్రీ బాప్జి క్లాప్ కొడుతున్నారు కృష్ణమీదా విజయనిర్మలమీదా. ఆక్టోబరుకు పూర్తవుతుంది యీ చిత్రం!

సభలు సమావేశాలు

* * *

అందమె ఆనందం చిత్రం శతదినోత్సవం జరుపుకుంది! ఉత్సవాన్ని మద్రాసులో జరిపారు నిర్మాతలు. ఉత్సవానికి పోవాలన్న సంరంభం అంతగా ఎవరిలోనూ కనబడలేదు. ఓ మాదిరిగా నిర్జీవంగా కొంతమంది 'కూటమి'తో సాగిపోయింది సభ మెకానికల్‌గా. ఎవరూ చెప్పుకోలేదు. ఎక్కడా ఎవరూ మాట్లాడుకోలేదుకూడా అంతగా ఆ ఉత్సవాన్ని గురించి!

* * *

దక్షిణాదిభాషల ఉత్తమచిత్రాలకూ నటీనటులకూ నిర్మాత దర్శకులకూ ఫిలింఫేర్ పత్రిక గతసంవత్సరం ఎన్నికలకు చెందిన ఎవార్డులు యిచ్చిందియీమధ్యమద్రాసులోని ఛిల్డ్రన్స్ థియేటర్లో. ముందురోజు సాయంత్రం హొటల్ కన్నెమరాలో దక్షిణాది పత్రికలవార్ని ప్రెస్‌కాన్ఫరెన్సుకు పిల్చారు ఫిలింఫేర్ కరంజియా. పాతిక కుర్చీల్లో యాభైమంది కూర్చున్నారు! దిబ్బరొట్టిలాటి ఒకబ్రెడ్డూ చెట్నీలేని రెండు టోండాలూ నోరపాడుచేసినకాఫీ సప్లయ్ చేశారు హొటలువాళ్ళు. సింగిల్ టీ స్టాలు వెయ్యిరెట్లు మెరుగి పేరుపొందిన దిక్కుమాలిన కన్నెమెరా కంటె అనిపించింది పాత్రికేయులకు. కొంతమందికి వికారం మొదలైంది కాఫీకాని ఆకాఫీత్రాగాక. కాగా కరంజియా ఏంచెప్పాడో ఆయన ఆఫీస్ యిన్‌చార్జి ఏంమాట్లాడేడో అంతగా వినలేకపోయారు కొందరు! మర్నాడు విజేతలకు ఎవార్డులు బహూకరించబడ్డాయి ఆంధ్రాగవర్నరు ఆధ్వర్యంలో. పరిశ్రమకు ఫిలింఫేర్ చేసిన చేస్తున్న 'సేవ'ను గురించి కొందరు కొనియాడారు. శ్రీ రామానాయుడు శోభన్‌బాబు జయసుధ బాపు ఎవార్డులందుకున్నారు!



పక్కనున్న ఆల్బుమ్స్ కూడా మరచిపోయి వెంటబడేంత ఆత్రంలో పడ్డారట నటుడు కాంతారావుగారు యీ పిల్లను (మాధవి) హైదరాబాదులో తొలిసారిగా కలిసినప్పుడు!

* * *

ప్రభాకరరెడ్డిగారి స్టేట్‌మెంట్సు తోనూ జమునవాణిశ్రీల రిటార్ట్సులతోనూ తెలుగు సినిమా కళాకారుల సంఘం అరవైవంతుల ప్రతిష్టను పోగొట్టుకుంది పబ్లిక్‌లో అన్నాడు యీమధ్య హైద్రాబాద్ నుంచి సరాసరి కాగడా కార్యాలయానికి వచ్చి ఒక పెద్దమనిషి. జమున వాణిశ్రీలు సంఘంలోని మగ సభ్యులతో ఎంత పోరాడినా లాభంవుండేదికాదు జగ్గయ్యగారివైపూ ఆయన ట్రస్టువైపూ పోకుండావుంటే అని కూడా అన్నాడాయన. ఆయనవైపూ ఆయన ట్రస్టువైపూ దృష్టిసారించి అనవసరంగా చతికిలబడ్డారీ యిద్దరూ అని ఓకూనిరాగం కూడా తీశాడు. ఏది ఏమైనా జమునకిప్పుడు మంత్రుల్లోనూ మహామంత్రుల్లోనూ మంచి పలుకుబడివుంది. వాణిశ్రీ ఎలాగూ ముఖ్యమంత్రిగారి అభిమానం పుష్కలంగా

(తరువాయి 10వ పేజీలో)

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma. Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316.

KAGADA 1-9-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

బట్టల షాపుల్లో కనిపించే అందాల బొమ్మ కాదిది. అది నవ్వదు. ఇది నవ్వుతోంది గనుక మున్ముందుకి సంగీత అన్నది పోల్చుకోవచ్చు. సానబట్టిన కత్తికి పది చిత్రాల నలుగుడు తర్వాత తారకూ ఎంత మెరుపొస్తుందో నిరూపించబోతున్నారు పద్మావతి వారు 'మనుషులు చేసిన దొంగలు'లో!



సినీతారలు: పెదకబురు: అసలుకదలు